




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 334 | ది. 21-3-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 334 | Date : 21-3-2026 | Saturday | Pages : 8 | Rs.1/-


## కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల చేరుకున్న సీఎం చంద్రబాబు



**అమరావతి,మార్చి 20 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం సాయంత్రం కుటుంబసమేతంగా తిరుమల పుణ్యక్షేత్రానికి చేరుకున్నారు. శ్రీవారి దర్శనార్థం విచ్చేసిన ఆయన వెంట అర్ధాంగి భువనేశ్వరి, కోడలు బ్రహ్మణి, మనవడు దేవాన్ష్ ఉన్నారు. ఆయన కుమారుడు, మంత్రి నారా లోకేశ్ రాత్రికి తిరుమలకు చేరుకోనున్నారు. రేపు శనివారం (మార్చి 21) నారా లోకేశ్ తనయుడు దేవాన్ష్ పుట్టినరోజు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులంతా కలిసి రేపు ఉదయం శ్రీవారిని దర్శించుకుని, స్వామివారి సేవలో పాల్గొననున్నారు. దేవాన్ష్ పుట్టినరోజును పురస్కరించుకుని నారా వారి కుటుంబం తరపున ప్రతి ఏటా కొనసాగిస్తున్న ఆనవాయితీ ప్రకారం, ఈసారి కూడా శ్రీవారి అన్నప్రసాదం ట్రస్టుకు భారీ విరాళం అందించనున్నారు. ఒకరోజు అన్నవితరణకు అయ్యే ఖర్చు రూ.44 లక్షలను టీటీడీకి విరాళంగా సమర్పించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ రాత్రికి చంద్రబాబు, ఆయన కుటుంబసభ్యులు తిరుమలలోనే బస చేసి, రేపు ఉదయం దర్శనానంతరం తిరిగి బయలుదేరనున్నారు.

## నాడు పాదయాత్రలో లోకేశ్ మాట... నేడు జాబ్ క్యాలెండర్‌తో బాట: మంత్రి పార్థసారథి



**అమరావతి,మార్చి 20 (వార్తాప్రభ) :** నాడు పాదయాత్రలో యువతకు ఇచ్చిన మాట ప్రకారం, నేడు జాబ్ క్యాలెండర్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం బాటలు వేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగంతో అల్లాడిన యువతకు తమ కూటమి ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని ఆయన భరోసా ఇచ్చారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. యువతకు 2.3 లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్, వారిని నిలువునా వంచించారని మంత్రి తీవ్రంగా విమర్శించారు. వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, గ్రాడ్యుయేట్లలో 24 శాతం మందికి ఉద్యోగాలు లేవని కేంద్ర ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయని గుర్తు చేశారు. ఉపాధి లేక రాష్ట్రంలో 4,100 మంది యువకులు ఆత్మహత్య చేసుకోవడానికి వైసీపీ ప్రభుత్వ అసమర్థతే కారణమని ఎన్సీఆర్బీ నివేదికను ఉటంకిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేశ్ ల నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 20 నెలల కాలంలోనే రికార్డు స్థాయిలో 6,28,347 ఉద్యోగాలు కల్పించిందని పార్థసారథి గర్వంగా ప్రకటించారు. ఇప్పటికే 30,607 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, తాజాగా మరో 10,060 ఉద్యోగాలతో కొత్త జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమల ద్వారా 2.5 లక్షల మందికి, జాబ్ మేళాలు, నైపుణ్యాభివృద్ధి ద్వారా 1,46,620 మందికి, ఐటీ, పర్యాటక రంగాల్లో లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు చూపించామన్నారు. నాడు పాదయాత్రలో లోకేశ్ ఇచ్చిన మాట ప్రకారం, ప్రతి ఏటా ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించి 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు.

# తక్షణమే పంట నష్టంపై పూర్తి నివేదిక సమర్పించండి

- ఎల్పీజీ సిలిండర్ల సరఫరాకు అంతరాయం రానివ్వొద్దు
- అకాల వర్షాలు, గ్యాస్ సరఫరాపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- ఇప్పటివరకు పంట నష్టాన్ని రూ.63 కోట్లుగా లెక్కించిన అధికారులు





**అమరావతి,మార్చి 20 (వార్తాప్రభ) :** భారీ గాలులు, అకాల వర్షాలు, వడగళ్లతో రాష్ట్రంలో సంభవించిన పంట నష్టంపై రెండు రోజుల్లో పూర్తి స్థాయి అంచనాలు రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. దీనిపై శుక్రవారం క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 12 జిల్లాల్లోని 42 మండలాల్లో 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటలకు నష్టం వాటిల్లిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వీటి విలువ రూ.40 కోట్లుగా లెక్కగట్టారు. అలాగే 9 జిల్లాల్లోని 48 మండలాల్లో 1,301 హెక్టార్లలో ఉద్యాన పంటలపైనా వర్షాలు ప్రభావం చూపాయన్నారు. అరటి, బొప్పాయి, మిరప, కూరగాయలు, మామిడి, ఆరెంజ్, నిమ్మ పంటలు దెబ్బతినగా... నష్టం విలువ రూ.23 కోట్లుగా అంచనా వేశారు. ఇప్పటివరకు వేసిన అంచనాల ప్రకారం అన్ని పంటలకు కలిపి మొత్తం నష్టం రూ.63 కోట్లుగా అధికారులు లెక్క తేల్చారు. మరోవైపు ఎల్పీజీ సరఫరాపైనా సీఎం సమీక్షించారు. ఇరాన్ -- ఇజ్రాయిల్, అమెరికా మధ్య మరి కొన్నాళ్లు యుద్ధం కొనసాగితే... ఎల్పీజీ గ్లోబల్ సప్లయ్ చైన్ దెబ్బతినే అవకాశం ఉందని, ఆ సంక్షోభాన్ని ఎదుర్కొనేలా రాష్ట్రంలో సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉందని సీఎం అధికారులకు సూచించారు. ఎక్కడా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరాకు అంతరాయం రానివ్వకుండా చూడాలన్నారు. గ్రామీణ - గిరిజన ప్రాంతాలు, విద్యాసంస్థలు, ఆలయాలు, అన్న క్యాంటీన్లు, అంగన్వాడీలకు గ్యాస్ డెలివరీలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇండక్షన్ స్టవ్‌లు, పీఎన్జీ వంటి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎరువులు, పెట్రోల్, డీజిల్‌కు లోటు రానివ్వకుండా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు.

## రూ.3,24,234 కోట్లతో తెలంగాణ బడ్జెట్

- శాసన సభ లో ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క



**హైదరాబాద్,మార్చి 20 (వార్తాప్రభ) :** తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టి ప్రసంగాన్ని ప్రారంభించారు. రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లోనే పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. అటు శాసనమండలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

**బడ్జెట్ స్వరూపం....మొత్తం బడ్జెట్**

రూ.3,24,234 కోట్లు ,రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లు

**బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు**

వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు

## గ్రామ పంచాయితీ కార్యాలయం, కప్పలదొడ్డి

### టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.2/2026** **తేది. 20.03.2026**

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, కప్పలదొడ్డి గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం (2026-27) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు, టెండరు షరతులు, ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.21.03.2026 వ తేదీ శనివారం ఉదయం గం.12.00ని॥లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం.1.00 ని॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | PWS ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 3) | స్వీపర్లుగా పనిచేయుటకు ముగ్గురు వ్యక్తుల సేవలు (3) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీమతి యక్కల మాధవి**, సర్పంచ్, గ్రామ పంచాయితీ -కప్పలదొడ్డి

**సం/- శ్రీ డి.పాండురంగారావు**, కార్యదర్శి, గ్రామ పంచాయితీ -కప్పలదొడ్డి

## గ్రామ పంచాయితీ కార్యాలయం, ముక్కొల్లు

### టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.2/2026** **తేది. 20.03.2026**

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, ముక్కొల్లు గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం (2026-27) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు, టెండరు షరతులు, ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.21.03.2026 వ తేదీ శనివారం ఉదయం గం.12.00ని॥లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం.1.00 ని॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఇద్దరు వ్యక్తుల సేవలు (2) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 3) | స్వీపర్లుగా పనిచేయుటకు ఇద్దరు వ్యక్తుల సేవలు (2) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీ సమ్మెట జయవర్ధన్**, సర్పంచ్, గ్రామ పంచాయితీ -ముక్కొల్లు

**సం/- శ్రీ ఉప్పాల వెంకటేశ్వరరావు**, కార్యదర్శి, గ్రామ పంచాయితీ -ముక్కొల్లు

## గ్రామ పంచాయితీ కార్యాలయం, రాయవరం

### టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.2/2026** **తేది. 20.03.2026**

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, రాయవరం గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం (2026-27) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు, టెండరు షరతులు, ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.21.03.2026 వ తేదీ శనివారం మధ్యాహ్నం గం.3.00ని॥లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు సాయంత్రం గం.4.00 ని॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 3) | స్వీపర్లుగా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీమతి నందం మల్లీశ్వరి**, సర్పంచ్, గ్రామ పంచాయితీ -రాయవరం

**సం/- శ్రీ ఉప్పాల వెంకటేశ్వరరావు**, కార్యదర్శి, గ్రామ పంచాయితీ -రాయవరం

## గ్రామ పంచాయతి కార్యాలయము - చంద్రగూడెం

### టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.07/2026** **తేది. 20-03-2026**

ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం మండలం, చంద్రగూడెం గ్రామ పంచాయతి యందు కాంట్రాక్టు లేబర్ సప్లై నిమిత్తం అనుభవం గల ఏజెన్సీ లేదా సప్లై దారుని నుండి 2026-2027 ఆర్థిక సం॥నకు అనగా (ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు) ఈ దిగువ షెడ్యూల్‌లో చూపించిన ప్రకారం పనులు చేయుటకు గాను ది.28-03-2026 మధ్యాహ్నం గం॥12.00 ని॥లకు షీల్డ్ టెండర్లు సదరు గ్రామ పంచాయతి కార్యాలయములో పంచాయతి కార్యదర్శి వారిచే గాని మరియు వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును టెండర్ దాఖలు చేయువారు నిర్ణీత టెండర్‌లు రుసుము చెల్లించి టెండర్‌లు దాఖలు చేయవలయును. టెండర్ దారులు సమక్షములో అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నిమిషములకు అప్పటికి హాజరైన టెండర్ దారుల సమక్షములో షీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ షరతులు ఇతర వివరములకు పంచాయతి కార్యాలయము పని చేయు వేల యందు పంచాయతి కార్యదర్శిని అడిగి తెలుసుకోవచ్చును.

| వ.నెం | పని పేరు | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | మంచినీటి సరఫరా పనిచేయుటకు ఆరుగురు వ్యక్తుల సేవలు (6) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.2000/- |
| 2) | వీధీ దిపములు నిర్వహణ పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.2000/- |
| 3) | పారిశుధ్య సిబ్బంది పనిచేయుటకు ఇద్దరు వ్యక్తుల సేవలు (2) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

గమనిక :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయతి నిధులు లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును
3. టెండర్ నిర్వహించుటకు మరియు రద్దు చేయటకు గ్రామ పంచాయితి కి అధికారం కలదు

**సం/- శ్రీ బోలగాని శ్రీనివాసరావు**, సర్పంచ్, గ్రామ పంచాయతి -చంద్రగూడెం

**సం/- శ్రీ విన్నకోట దుర్గాప్రసాదరావు**, పంచాయతి కార్యదర్శి, గ్రామ పంచాయతి -చంద్రగూడెం

## గ్రామ పంచాయితీ కార్యాలయం, పోలవరం

### టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.2/2026** **తేది. 20.03.2026**

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, పోలవరం గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం (2026-27) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు, టెండరు షరతులు, ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.21.03.2026 వ తేదీ శనివారం ఉదయం గం.10.00ని॥లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం.11.00 ని॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | PWS ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 3) | కంప్యూటరు ఆపరేటరు గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 4) | స్వీపర్లుగా పనిచేయుటకు ఐదుగురు వ్యక్తుల సేవలు (5) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీ నక్కిన వెంకట నాగరాజు**, సర్పంచ్, గ్రామ పంచాయితీ -పోలవరం

**సం/- శ్రీ డి.పాండురంగారావు**, కార్యదర్శి, గ్రామ పంచాయితీ -పోలవరం

## గ్రామ పంచాయతి కార్యాలయము - తోలుకోడు

### టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.07/2026** **తేది. 20-03-2026**

ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం మండలం, తోలుకోడు గ్రామ పంచాయతి యందు కాంట్రాక్టు లేబర్ సప్లై నిమిత్తం అనుభవం గల ఏజెన్సీ లేదా సప్లై దారుని నుండి 2026-2027 ఆర్థిక సం॥నకు అనగా (ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు) ఈ దిగువ షెడ్యూల్‌లో చూపించిన ప్రకారం పనులు చేయుటకు గాను ది.25-03-2026 మధ్యాహ్నం గం॥12.00 ని॥లకు షీల్డ్ టెండర్లు సదరు గ్రామ పంచాయతి కార్యాలయములో పంచాయతి కార్యదర్శి వారిచే గాని మరియు వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును టెండర్ దాఖలు చేయువారు నిర్ణీత టెండర్‌లు రుసుము చెల్లించి టెండర్‌లు దాఖలు చేయవలయును. టెండర్ దారులు సమక్షములో అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నిమిషములకు అప్పటికి హాజరైన టెండర్ దారుల సమక్షములో షీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ షరతులు ఇతర వివరములకు పంచాయతి కార్యాలయము పని చేయు వేల యందు పంచాయతి కార్యదర్శిని అడిగి తెలుసుకోవచ్చును.

| వ.నెం | పని పేరు | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | మంచినీటి సరఫరా పనిచేయుటకు ఆరుగురు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.2000/- |
| 2) | వీధీ దిపములు నిర్వహణ పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.2000/- |

గమనిక :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయతి నిధులు లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును
3. టెండర్ నిర్వహించుటకు మరియు రద్దు చేయటకు గ్రామ పంచాయితి కి అధికారం కలదు

**సం/- శ్రీ ఓబులరెడ్డి దుర్గారెడ్డి**, సర్పంచ్, గ్రామ పంచాయతి -తోలుకోడు

**సం/- శ్రీ విన్నకోట దుర్గాప్రసాదరావు**, పంచాయతి కార్యదర్శి, గ్రామ పంచాయతి -తోలుకోడు

## గ్రామ పంచాయతి కార్యాలయము - చంద్రాల

### టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.08/2026** **తేది. 20-03-2026**

ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం మండలం, చంద్రాల గ్రామ పంచాయతి యందు కాంట్రాక్టు లేబర్ సప్లై నిమిత్తం అనుభవం గల ఏజెన్సీ లేదా సప్లై దారుని నుండి 2026-2027 ఆర్థిక సం॥నకు అనగా (ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు) ఈ దిగువ షెడ్యూల్‌లో చూపించిన ప్రకారం పనులు చేయుటకు గాను ది.26-03-2026 మధ్యాహ్నం గం॥12.00 ని॥లకు షీల్డ్ టెండర్లు సదరు గ్రామ పంచాయతి కార్యాలయములో పంచాయతి కార్యదర్శి వారిచే గాని మరియు వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును టెండర్ దాఖలు చేయువారు నిర్ణీత టెండర్‌లు రుసుము చెల్లించి టెండర్‌లు దాఖలు చేయవలయును. టెండర్ దారులు సమక్షములో అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నిమిషములకు అప్పటికి హాజరైన టెండర్ దారుల సమక్షములో షీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ షరతులు ఇతర వివరములకు పంచాయతి కార్యాలయము పని చేయు వేల యందు పంచాయతి కార్యదర్శిని అడిగి తెలుసుకోవచ్చును.

| వ.నెం | పని పేరు | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | మంచినీటి సరఫరా పనిచేయుటకు ఆరుగురు నాలుగురు వ్యక్తుల సేవలు (4) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.2000/- |
| 2) | వీధీ దిపములు నిర్వహణ పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.2000/- |

గమనిక :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయతి నిధులు లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును
3. టెండర్ నిర్వహించుటకు మరియు రద్దు చేయటకు గ్రామ పంచాయితి కి అధికారం కలదు

**సం/- శ్రీ జొన్నలగడ్డ జ్యోతి**, సర్పంచ్, గ్రామ పంచాయతి -చంద్రాల

**సం/- శ్రీ విన్నకోట దుర్గాప్రసాదరావు**, పంచాయతి కార్యదర్శి, గ్రామ పంచాయతి -చంద్రాల

## శ్రీ కోదండ రామస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన అట్లూరి రాజశేఖర్ దంపతులు



**హనుమాన్ జంక్షన్,మార్చి 20 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావు పేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం లో ఉగాది సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి అట్లూరి రాజశేఖర్, చైతన్య దంపతులు స్వామివార్లకు నూతన వస్త్రాలు సమర్పించారు. అనంతరం పంచాంగ శ్రవణం, జరిగింది. స్వామివారికి ప్రసాదాలు పరుచూరి రామకృష్ణ, సుకన్య దంపతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య మాట్లాడుతూ ఈ సంవత్సరం మండలంలో పంటలు సమృద్ధిగా పండాలని సంకల్పించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరుచూరి రామకృష్ణ, కొల్లిపర రత్న మాణిక్యం, పరుచూరి వెంకటసుబ్బమ్మ, కొల్లిపర భవాని, కొల్లిపర వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నుల వసూళ్లలో బిజీ బిజీ



**విస్సన్నపేట,మార్చి 20 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో స్వర్ణ పంచాయతీ లక్ష్యంగా ఇంటి పన్నులను యుద్ధ ప్రాతిపదికన వసూలు చేస్తున్నట్లు ఈవో హరికృష్ణ కుమార్ తెలియజేశారు. ప్రతి ఒక్క గృహ యజమాని విధిగా ఇంటి పన్ను కుళాయి పనులు స్వర్ణ పంచాయతీ ఖాతాకు జమ చేయడం వలన గ్రామాన్ని కనీస అవసరాలు తీర్చుకునే పరిస్థితి ఉంటుందని అన్నారు.

## మండల టిడిపి ఆధ్వర్యంలో తెలుగు సంవత్సర పూజలు



**విస్సన్నపేట,మార్చి 20 (వార్తాప్రభ) :** స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేద పండితులను నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో వేద మంత్రాల మధ్య అంగరంగ వైభవంగా మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు సారధ్యంలో ఉగాది పండగ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత విజయాలకు పారదర్శకంగా రాబోయే కాలంలో అత్యధిక విజయాలను సాధించాలని మనసా వాచా కర్మణా అంతఃకరణ శుద్ధిగా ఆత్మ ప్రబోధానుసారం ఆ దేవదేవుని కోరుకున్నానని సుబ్బారావు చెప్పారు.

## ఇఫ్తార్ విందు అందించిన టిడిపి పెద్దలు



**విస్సన్నపేట,మార్చి 20 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ముస్లిం సోదరులకు మండల టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు, టిడిపి యువ నాయకులు మాగంటి నాని (సత్యనారాయణ చౌదరి), తెల్లదేవరపల్లి సహకార సంఘ అధ్యక్షుడు వీరమాచినేని కృష్ణ ప్రసాద్, జిల్లా ముస్లిం నాయకులు బహదూర్ భాష, తాతకుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు పులపాక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పులి దాడి బాధితులకు నష్టపరిహారం అందజేసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**రౌతులపూడి,మార్చి 20 (వార్తాప్రభ) :** జిల్లాలో గత 10 రోజులుగా ఏలేశ్వరం రేంజ్ పరిధిలో సంచరించిన రాయల్ బెంగాల్ టైగర్ ప్రస్తుతము రాజవొమ్మంగి రేంజ్ పరిధిలోనికి వెళ్ళిపోయినదని అటవీశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పులి దాడిలో మరణించిన పశువుల యజమానులకు నష్టపరిహారం అందజేశారు. 12న తాడువాయి గ్రామములో నెక్కంటి శ్రీనివాసరావు, తండ్రి సుబ్బారావుకి చెందిన గేదె దూడ పులి దాడిలో చనిపోగా యజమానికి రూ.16000లు,13న అచ్చింపేట గ్రామములో బొట్ట చిన్న సత్యనారాయణ,తండ్రి నూకరాజుకి చెందిన ఆవు దూడ పులి దాడిలో చనిపోయినది వారికి రూ.25000లు 15న మండపం గ్రామములో పోలెం తమ్మయ్య, తండ్రి బాపన్న దొరకి చెందిన గేదె దూడ పులి దాడిలో చనిపోయినది వారికి రూ.25000లు చొప్పున పులి దాడిలో చనిపోయిన పశువులకు నష్టపరిహారము శుక్రవారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా, చేతులమీదుగా అందజేశారు. చనిపోయిన పశువుల యజమానులకు నష్టపరిహారము డి.డి రూపంలో అందజేశారు.

# ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ జాబ్ క్యాలెండర్ విడుదల

## –టీడీపీ నేతలు వనమాడి, బాబాలు వెల్లడి



**కాకినాడ,మార్చి 20 (వార్తాప్రభ) :** తమ యువ నేత నిర్వహించిన పాదయాత్రలో యువత కష్టాలు తెలుసుకున్నారని తాము అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని దానిలో భాగంగా ఉగాది రోజున 10,060 ఉద్యోగాలకు క్యాలెండర్ విడుదల చేశారని టీడీపీ నేతలు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), టీడీపీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబాలు వెల్లడించారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో వనమాడి, బాబాలు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ యువ నేత లోకేష్ గతంలో పోలీస్, విద్యాశాఖలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశారన్నారు. ఈ ఉగాదికి 10,060 ఉద్యోగాలకు ఇచ్చేందుకు క్యాలెండర్ విడుదల చేయడం పట్ల ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు ఈ జాబులకు నోటిఫికేషన్ విడుదల చేస్తారన్నారు. 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ప్రభుత్వ రంగంలోనూ, ఆరు లక్షల 25 వేలు వివిధ రకాల ప్రైవేట్, ఐటి, ఎలక్ట్రికల్, జాబ్ మేళా, ఇండస్ట్రీస్ వంటి వాటి ద్వారా కూటమి ప్రభుత్వం నియమించిందన్నారు. ఇంకా 23 లక్షల కోట్లు పెట్టుబడుల ద్వారా 25 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. 20వేల కోట్లతో నక్కపల్లి దగ్గర ప్రారంభమయ్యే ఆర్సెల్లార్ ఉక్కు ఫ్యాక్టరీకి సోమవారం శంకుస్థాపన జరుగుతుందని తద్వారా లక్షలాది మంది ఉపాధి కలుగుతుందన్నారు. 2.30 లక్షలు ఉద్యోగాలు వైసీపీ ఇస్తానని మోసం చేసిందని అందువల్ల యువత వారిని అధికారం దూరంగా ఉంచారని చెప్పారు. వైసీపీ యువతను మత్తు వ్యసనాలను అలవాటు చేసి బానిస చేసిందని అందువల్ల ఈసారి యువతకు అధిక మొత్తంలో ఉద్యోగాలు ఇస్తున్నట్లు కొండబాబు, బాబాలు తెలిపారు. యువత ఈ ప్రభుత్వంను కాపాడుకోవాలని దీని వల్ల ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో వైసీపీ ప్రతి పక్ష పాత్ర పోషించుటలేదని సీఎం చంద్రబాబే పోషించి ప్రజా సమస్యలను ఆయా నియోజకవర్గాలలోని ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నట్లు కొండబాబు, బాబాలు చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మల్లిపూడి వీరు, రామదేవు సీతయ్య దొర, తుమ్మల సునీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పిచుకల దినోత్సవం

- పిచ్చుకలు పక్షులు పర్యావరణ పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తాయి.
- రానా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివరావు రాయల్



**హనుమాన్ జంక్షన్,మార్చి 20 (వార్తాప్రభ) :** పచ్చని ప్రకృతిలో ఉన్న పిచ్చుకలు, పక్షులు పర్యావరణ పరిరక్షణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి. రణ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివరావు రాయల్ మాట్లాడుతూ రైతుకు నిజమైన నేస్తం పిచ్చుకలు. రైతన్న శ్రమలో ఈ పిచ్చుకలు భాగస్వాములు అవుతాయి. తొలకరి జల్లుల సమయంలో తడిచిన చెట్టుకు పట్టే చెదలుని తిని చెట్టు బెరడు కుళ్ళిపోకుండా చెట్టు మరణానికి కారణం కాకుండా ఈ పక్షులు కాపాడతాయి. చెట్లకు రక్ష ఈ పిచ్చుకలు. విత్తనాలని విసర్జన ద్వారా పచ్చని ప్రకృతి పెరుగుటకు అడవుల శాతం పెరగడానికి కారణం అవుతాయి ఈ అందమైన పిచ్చుకలు. పర్యావరణ పరిరక్షణలో అలుపెరగని శ్రమజీవులు ఈ పిచ్చుకలు. ఎక్కడైతే ఈ పిచ్చుకలు స్వేచ్ఛగా జీవిస్తాయో అక్కడ కొత్త వృక్షాలు అంతగా మొలుస్తాయి. సకాలంలో వర్షాలు పడతాయి పంటలు బాగా పండుతాయి. పిచ్చుకలు అధికంగా ఉన్నచోట ఆహార కొరత ఉండదు. ఈ పిచ్చుకలు భవిష్యత్ తరానికి ఒక వెలుగు. భవిష్యత్ తరంలో సరికొత్త అందమైన ఆకుపచ్చని హరితలోకం సాధ్యం కావాలి అంటే ఈ పక్షి జాతిని మనం అభివృద్ధి చేసుకోవాలి. పిచ్చుకలు ను అభివృద్ధి చేసుకుంటే మన భవిష్యత్తుని మనం అభివృద్ధి చేసుకున్నట్టే అని ఎండలు అధికం అవుతున్నాయి, కాబట్టి ప్రతిఒక్కరు అందమైన ప్రకృతి నేస్తాలు కోసం మన కుటుంబ సభ్యులతో సమానం అయినా పక్షుల దాహం తీర్చడం మన బాధ్యత ఇంటి సమీపంలో లేదా ఇంటిపై పాత్రలలో నీటిని నింపి ఉంచుదామని సూచించారు.

# ఉందిలే మంచి కాలం ముందు ముందున

- జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి



**విస్సన్నపేట,మార్చి 20 (వార్తాప్రభ) :** స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సర చైత్రమాసం వసంత రుతువు ఉత్తరాయణం తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన తొలి పండగ నిర్వహించుకోవటం సంతోషకరంగా ఉండదని జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి మీడియా ప్రతినిధులకు తెలియజేశారు. మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. సమకాలీన రాజకీయ సామాజిక ఆర్థిక అంశాల గణాంకాలు ప్రకారం అన్నీ మంచి రోజులేనని ఆయన చెప్పారు. పరాభవ నామ సంవత్సరం అంటే అహంకారం స్వార్థం గర్వం పరాభవం పాలై వినయంతో విజయాన్ని సాధించడం అని వైఫల్యం నుండి వైభవం వైపు అడుగులు వేయటాన్ని మనం అందరం చూస్తామన్నారు. ఉగాది అంటేనే తీపి పులుపు చేదు తదితర షడ్రుచుల సంయుక్త కలయిక అని మధురానుభూతుల సంస్కృతి సాంప్రదాయాలకు మన తెలుగు వారి పెన్నిధి ఉగాది అని చెప్పారు. రాబోయే జెడ్పిటిసి మండల ప్రజా పరిషత్ గ్రామపంచాయతీ ఎన్నికల లో సంపూర్ణ మెజార్టీ సాధించేందుకు ప్రతి ఒక్కరం సంకల్పం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి శిరసాని ప్రకాష్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు, వార్డ్ మెంబర్ పిల్లి రాజేష్, ముస్లిం నాయకులు షరీఫ్ బాజీ, కాపు నాయకులు రామవరపు శ్రీను, దుర్గాశీలం శ్రీను, బీసీ నాయకులు కోట శ్రీను, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ విద్యార్థుల విద్యాభివృద్ధి సహాయ సంఘం విద్యా ప్రోత్సాహక బహుమతులు



**విస్సన్నపేట,మార్చి 20 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సెయింట్ తెరిసా మీటింగ్ హాల్ నందు మాదిగ విద్యార్థుల విద్యాభివృద్ధి సహాయ సంఘం 11వ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా మాదిగ విద్యార్థులకు విద్యా ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ చేతుల మీదుగా ఈ విద్యా ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మాట్లాడుతూ మన మాదిగ సామాజిక వర్గంలో ఐఏఎస్ ఐపీఎస్ ఐఆర్ఎస్ ఐ ఎఫ్ ఎస్ గెజిటెడ్ నాన్ గెజిటెడ్ పోస్టులు సాధించేందుకు ఆర్థిక చేయూత ఉన్న వారందరం మన వంతు చంద్రునికో నూలు పోగువలే చేయూతనిద్దామని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యేందుకు వెళ్లిన సమయంలో మిత్రుడు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మన పిల్లలే అని చెప్పడంతో తాను పలకరించానని వాళ్ళు మాదిగ సామాజిక వర్గానికి చెందిన తిరువూరు మండలంలోని పిల్లల కావడం వారు అప్పటికే ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి పథకాన్ని సాధించామని చెప్పడంతో ఎందుకు వచ్చారు అని ఆసక్తిగా అడిగానని ముఖ్యమంత్రిని కలిసి ఆర్థిక చేయూత కొరకు వాళ్ళు వచ్చామని చెప్పడం జరిగింది అన్నారు. ఆనాడు ఆయన చేసిన ఆర్థికచేయుటతో ఆయన దిగిపోయే నాటికి వారు డాక్టర్ ఎంబిబిఎస్ సీటు సాధించడం జరిగిందని ఆ సమయంలో తన వద్దకు వచ్చారని తాను కూడా ఇష్టంగా చదువుకోవాలని ఉన్న పేదలను ఆదుకునేందుకు తన వంతు చేయూత ఇవ్వడం జరుగుతుందని విద్యా దీపాన్ని వెలిగించడం వలన ఆ కాంతి స్ఫూర్తితో మరికొన్ని దీపాలు వెలిగే అవకాశం ఉంటుందని జవహర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట గంపలగూడెం తిరువూరు ఎ కొండూరు (తిరువూరు నియోజకవర్గశీ), రెడ్డిగూడెం( మైలవరం నియోజకవర్గం ), చాట్రాయి నూజివీడు ముసునూరు (ఏలూరు జిల్లా ) ప్రాంత మాదిగ సామాజిక వర్గ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సభాధ్యక్షులు ఎన్ సూరి రాజు, గౌరవాధ్యక్షులు పి ధనరాజు, గౌరవ అతిధులు గద్దల మల్లయ్య ఎంపీపీ, పల్లెపాం విజయ్ డాక్టర్ విజయ హాస్పిటల్, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, కుమార్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అప్పికట్ల కుమార్,మేసుపాం ఆదామ్, ప్రధాన కార్యదర్శి కే రవిబాబు, ఇండియన్ గ్యాస్ డీలర్ పులపాక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్పీజీ గ్యాసు సరఫరాలో ప్రభుత్వ ఆదేశాలు పాటించాలి



**అమలాపురం,మార్చి 20 (వార్తాప్రభ) :** ప్రస్తుత ఎల్పిజి వంట గ్యాసు కొరత నేపథ్యంలో గ్యాసు ఏజెన్సీల నిర్వాహకులు, ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా ఆచరిస్తూ గృహ వియోగదారులకు గ్యాసు సరఫరాలో ఎక్కడ ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం కాకుండా ప్రభుత్వానికి పూర్తిగా సహకరించాలని గ్యాసు డీలర్లను జిల్లా జాయింట్ కలెక్టరు టి. నిశాంతి ఆదేశించారు. ప్రాంతీయా సుపత్రి సమీపంలోని శ్రీ రాజేశ్వరి హెచ్.పీ గ్యాసు డిస్ట్రిబ్యూటరీ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఏజెన్సీలోని స్టాక్ రికార్డులను డెలివరీ రికార్డులను పరిశీలించి డీలర్లకు సక్రమ సరఫరా పై పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. గత 25 రోజులుగా గ్యాసు జనరల్ బుకింగ్ డెలివరీ ప్రక్రియలను రికార్డు ఆధారంగా తనిఖీ చేశారు. పట్టణాల్లో 25 రోజులు గ్రామాలలో 30 రోజులు కాలవ్యవధిలలో సిలిండర్లు పానిక్ కృత్రిమ కొరతకు ఆస్కారం లేకుండా సరఫరా చేయాలని ఆదేశించారు.బుకింగ్ ప్రక్రియకు అనుగు ణంగా మాత్రమే గృహ వినియోగదారులకు గ్యాసు సరఫరా చేపట్టాలన్నారు. అంతర్జాతీయంగా ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో, జిల్లాలో ఎల్పిజి వంట గ్యాసు కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టామని అ ప్రకారమే గ్యాసు ఏజెన్సీలు సక్రమంగా గ్యాసు సరఫరా చేయాలని జిల్లా జాయింట్ కలెక్టరు డీలర్లను ఆదేశించారు. గృహ వినియోగదా రులకు గ్యాసు సరఫరాలో అంతరాయం కలగకూడదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నూ గృహ వినియో గదారులకు గ్యాసు డెలివరీలో ఆలస్యం జరగకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. అక్రమ నిల్వలు ఏర్పాటు చేయరాదని అదేవిధంగా గ్యాసు కొరత ఉందనే సాకుతో ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించినా లేదా బ్లాక్ మార్కెట్‌కు తరలించినా కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.?పారదర్శకతతో బుకింగ్ చేసుకున్న వినియోగదా రులకు ప్రాధాన్యత క్రమంలో సిలిండర్లను పంపిణీ చేయాలన్నారు. పంపిణీ ప్రక్రియపై పౌరసరఫరాల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.?గ్యాసు లభ్యతపై వినియోగ దారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,తగినంత నిల్వలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆమె స్పష్టం చేశారు.జిల్లా జాయింట్ కలెక్టరు రాజేశ్వరి హెచ్.పీ గ్యాసు ఏజెన్సీ పై నిర్వహించిన తనిఖీ చాలా ప్రాముఖ్యతను సంత రించుకుందన్నారు. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో గ్యాసు సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడటం అత్యంత అవస రమన్నారు. గ్యాసు సిలిండర్లను కేవలం గృహ వినియోగదారులకు మాత్రమే సక్రమంగా సమయానికి అందించాలన్నారు. వాణిజ్య వినియోగానికి గృహ సిలిండర్లను మళ్లించడం పూర్తిగా నిషేధమన్నారు. ఏజెన్సీలు పారదర్శకతతో పనిచేసి, వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.ప్రజలు కూడా అవగాహనతో ఉండి,ఎలాంటి అక్రమాలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు తెలి యజేయాలన్నారు. అందరూ కలిసి పనిచేస్తేనే గ్యాస్ సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ సూచనలు కేంద్రం ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్టు ను అమలు చేసి, గృహ వినియోగదారులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించిందన్నారు.పానిక్ బుకింగ్‌ను నివారించి ఆన్‌లైన్ బుక్ చేయాలన్నారు. మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేసి,బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ పౌర సరఫరాల అధికారి శరత్, తహాశీల్దారు వి. స్.దివాకర్ సిఎస్డిటి భారతి,తూనికలు కొలతలు కంట్రోలింగ్ అధికారి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యంలో జంతుతత్వ రహస్యాలు పుస్తకావిష్కరణ



**పెడన,మార్చి 20 (వార్తాప్రభ) :** రాష్ట్ర విద్యా శాఖామంత్రి నారా లోకేష్ అభివృద్ధి చేసిన మంగళగిరి లైబ్రరీలో నిర్వహించిన తొలి కార్యక్రమం లోగుడివాడకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు ప్రముఖ రచయిత్రి పుట్టి నాగలక్ష్మి రచించిన 'జంతు తత్వరహస్యాలు' పుస్తకావిష్కరణ జరిగింది. ఏపీ పౌర గ్రంథాలయ శాఖ ప్రపంచ తెలుగు రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఆవిష్కరణ జరిగింది. గుంటూరు జిల్లా మంగళగిరి పౌర గ్రంథాలయంలో పరాభవ నామ సంవత్సర మహోత్సవం సందర్భంగా జరిగిన ఉగాది కవి సత్కారాలు కవి సమ్మేళనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపీ గ్రంథాలయ పరిషత్తు చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు గుంటూరు ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భీమనేని వందనా దేవి ఏపీ గ్రంథాలయ పరిషత్తు సంచాలకులు ఆకేపాటి కృష్ణమోహన్ ప్రపంచ తెలుగు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జీవీ పూర్ణచందు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లయోలా కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. గుమ్మా సాంబశివరావు కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఎంతో శ్రమించి పరిశోధించి రచించిన జంతు తత్వ రహస్యాలు పుస్తక రచయిత్రి నాగలక్ష్మి ని పలువురు కవులు రచయితలు ఉగాది పురస్కార గ్రహీతలు అభినందించారు.

## ఏబీఎన్ పూర్ణ భౌతిక కాయానికి నివాళులర్పించిన విప్ యార్లగడ్డ



**గన్నవరం, మార్చి 20 (వార్తాప్రభ) :** ఏబీఎన్ ఛానల్ బ్యూరో రిపోర్టర్ కాసంనేని పూర్ణచంద్రరావు (పూర్ణ) ఆకస్మిక మృతి విషాదకరమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విచారం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే యార్లగడ్డ శుక్రవారం ఉదయం విజయవాడ పడమటలోని పూర్ణ స్వగృహానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పూర్ణ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యం చెప్పారు. అందరితో కలివిడిగా ఉంటూ ఏమాత్రం మొహమాటం లేకుండా నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగిన జర్నలిస్టుని కోల్పోవడం బాధాకరమన్నారు. పూర్ణ లేని లోటు ఆయన కుటుంబానికే కాకుండా జర్నలిజానికి, పేద ప్రజలకు తీరనిలోటని యార్లగడ్డ పేర్కొన్నారు.

## నాడు పీజీ గోల్డ్ మెడలిస్ట్ నేడు ఉగాది పోలీసు సేవా పథకం అవార్డు



**విస్సన్నపేట,మార్చి 20 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ కావలి శంకరరావు జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థి ఉస్మానియా యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్ ప్రస్తుత పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావుకు ఉగాది పోలీసు సేవా పథకం సాధించటంతో విస్సన్నపేట మండల పద్మశాలి సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఏలూరు జిల్లా చాట్రాయి మండలం నందు జన్మించి విసన్నపేట మండల కేంద్ర అల్లుడుగా స్థానిక శ్రీ భద్రావతి సమేత భావన ఋషి స్వామి వారి కళ్యాణ కార్యక్రమాలలో పలుమార్లు పట్టు వస్త్రాలు సమర్పించిన డి.ఎస్.పి వెంకటేశ్వరరావుకు గతంలో అవార్డులు సాధించిన ఆయన విధి నిర్వహణలో ఆయన అంకితభావానికి దర్పణంగా నేడు ఉగాది పోలీసు సేవా పథకం సాధించినందుకు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గుడ్డల రాంబాబు, పద్మశాలి రాష్ట్ర ఉద్యోగ సంఘం అధ్యక్షులు పెండెం రామకృష్ణ , మాజీ ఎంపీటీసీ పి నాగేశ్వరరావు, వార్డ్ మెంబర్ ఎల్ పవన్ తదితరులు ఫోను ద్వారా అభినందనలు తెలియజేశారు.

## ముస్లిం సోదరులతో ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్



**కంకిపాడు / పెనమలూరు,మార్చి 20 (వార్తాప్రభ) :** గోసాల మసీదులో ముస్లిం సోదరులతో ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేసి, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు బోడె ప్రసాద్. పెనమలూరు నియోజకవర్గం, పెనమలూరు మండలం, గోసాల గ్రామంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కృష్ణా జిల్లా అధ్యక్షులు వీరంకి గురుమూర్తి మసీదు పెద్దల ఆశీస్సులు తీసుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి రంజాన్ తోపాని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని అన్నారు,మన ప్రాంతం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించాలని మసీదు పెద్దలను కోరుతూ వారి అనుభవాలను పంచుకున్నారు. మనందరి మధ్య ఈ ఐక్యత ఎప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





వరల్డ్ డౌన్ సిండ్రోమ్ – దినం సందర్భముగా కాప్రా నందు కల అనురాగ్ మానసిక ప్రత్యేక పాఠశాల డౌన్ సిండ్రోమ్ అవగాహన గురించి రూపొందించిన పోస్టర్ ను డిప్యూటీ మున్సిపల్ కమీషనర్, మల్కాజిగిరి కమిషనరేట్ కె. శ్రీ హరి ఆవిష్కరించారు . ఈ కార్యక్రమములో అనురాగ్ డౌన్ సిండ్రోమ్ పిల్లలు మరియు సిబ్బంది పాల్గొన్నా చిత్రాలు .... **వార్తా ప్రభ, హైదరాబాద్**

## విపంచి ఫౌండేషన్ ఉగాది పురస్కారం కు సీనియర్ జర్నలిస్ట్ టి.రమేష్ ఎంపిక

### ఈ నెల 23 న రవీంద్రభారతి లో ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం

### విపంచి ఫౌండేషన్ ఛైర్మన్ అనుముల శ్రీనివాస్



**కుత్బుల్లాపూర్, మార్చి 20, (వార్తాప్రభ)** : గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక, సాహిత్య, సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలలో కృషి చేస్తున్న విపంచి ఫౌండేషన్ ప్రతీ ఏటా ఇచ్చే ప్రతిష్ఠాత్మక పురస్కారానికి సీనియర్ జర్నలిస్ట్ టి. రమేష్ ని విపంచి ఫౌండేషన్ ప్రత్యేక జూరి కమిటీ ఎంపిక చేసింది. పత్రికా రంగంలో టి రమేష్ చేస్తున్న కృషికి గాను ఈ అవార్డును ప్రకటిస్తున్నామని నిర్వాహకులు చెప్పారు. యాదాద్రి జిల్లా ఆత్మకూరు (ఎం ) కు చెందిన రమేష్ భువనగిరి లోని డిగ్రీ చదువుకున్న సమయం నుండే జర్నలిజం పై ఆసక్తి తో పలు పత్రికలో స్థానిక సమస్యల స్పందిస్తూ సుమారు 30 సంవత్సరాలనుండి సాహిత్య పరిశోధక వ్యాసాలతో తెలుగు భాషా సాహిత్యానికి తనవంతు సేవలు అందిస్తున్నాడని అన్నారు. చిన్న వయస్సులోనే సాహితీ మాగాణంలో చెరగని ముద్రను వేసుకున్నాడని తెలిపారు. జర్నలిస్ట్ టి.రమేష్ నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారన్నారు. భవిష్యత్ లో మరిన్ని రచనలు చేసి తెలంగాణకు మరింత ఖ్యాతిని తీసుకురావాలని కాంక్షించారు. ఈ నెల23 సోమవారం రోజున రవీంద్ర భారతిలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు విపంచి ఫౌండేషన్ ఛైర్మన్ అనుముల శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రముఖులు హాజరవుతారని సమన్వయకర్తలు తెలిపారు.

## గ్యాస్ సిలిండర్ ల కొరత లేదు... పుకార్లను నమ్మవద్దు-కలెక్టర్ రాజర్షి షా.

**అదిలాబాద్ మార్చ్ 19 (వార్తాప్రభ)** జిల్లాలో డొమెస్టిక్,కమర్షియల్ గ్యాస్ సిలిండర్లకు ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు.అన్ని గ్యాస్ ఏజెన్సీలలో తగినంత గ్యాస్ అందుబాటులో ఉందని తెలిపారు.

## షడ్రుచుల జీవితం!!



వేపపూత చేదు... కష్టాల కలయిక
మామిడి వగరు... కొత్త సవాలు కలయిక
తీపి బెల్లం... మధుర జ్ఞాపకం
చింతపండు పులుపు... నేర్పే వివేకం!!
మిరప కారం... ఆవేశపు సెగలు
ఉప్పు ఉప్పన... బ్రతుకు గతుకులు
అన్నీ కలిస్తేనే... ఉగాది పచ్చడి
అన్నీ ఓర్చుకుంటేనే... మనిషి ముందడుగు!!
సుఖం వచ్చినప్పుడు పొంగిపోకు
కష్టం వచ్చినప్పుడు కుంగిపోకు
చీకటి వెనుక వెలుగు ఉందని మరువకు
కన్నీటి వెనుక నవ్వు ఉందని గమనించు!!
కాలం చక్రం గిర్రున తిరుగుతుంది
ఓటమి గెలుపుకు పునాది వేస్తుంది
అనుభవాల సారం మన ఆయుధం
సమతుల్యత పాటిస్తేనే సార్థకం!!
మార్పును ఆహ్వానించు నిబ్బరంగా
జీవితాన్ని ప్రేమించు నిత్యం నూతనంగా
షడ్రుచుల సమ్మేళనమే ఈ ప్రయాణం
అన్నిటినీ స్వీకరించడమే అసలైన విజయం!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని

# మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం!!

**● స్వయం ఉపాధితోనే మహిళల ఆర్థికాభివృద్ధి ● మహిళా సాధికారతకు బాటలు వేస్తున్న ఎన్టీపీసీ ● డి.ఎం.ఎస్. అధ్యక్షురాలు రాఖీ సమంత**







**పెద్దపల్లి/ ఎన్టీపీసీ: మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**స్థానిక మహిళల స్వయం ఉపాధిని ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన టైలరింగ్ శిక్షణా కార్యక్రమ ముగింపు వేడుకలు ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ భవనం-2లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డి.ఎం.ఎస్. అధ్యక్షురాలు రాఖీ సమంత ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఇలాంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఎంతో అవసరమని, ఇక్కడ నేర్చుకున్న మెళకువలు వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని ఆకాంక్షించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు తమ నైపుణ్యాలను సమర్థవంతంగా ఉపయోగించి స్వయం సమృద్ధిని సాధించాలని, తద్వారా సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన అభ్యర్థులతో పాటు డి.ఎం.ఎస్. సీనియర్ సభ్యులు, హెచ్.ఆర్-సి.ఎస్.ఆర్ బృందం ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల సాధికారతకు ఇటువంటి శిక్షణా తరగతులు వెన్నెముకగా నిలుస్తాయని నిర్వాహకులు స్పష్టం చేశారు. శిక్షణ పొందిన వారు తమ అనుభవాలను పంచుకుంటూ, ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ల పంపిణీ చేయడంతో ఈ వేడుక ముగిసింది.

# జననేత జన్మదినాన.. సేవా యజ్ఞం!!

**● ఆశ్రమానికి రూ. 50 వేల సామగ్రి వితరణ ● ప్రజా నాయకుడికి అక్షర నీరాజనం ● సంధ్యారాణి ఆధ్వర్యంలో మానవతా దృక్పథం ● సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈటెల ప్రయాణం ● బహుజన బాంధవుడు....ఉద్యమ బిడ్డ ● రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**జననేత జన్మదినాన.. సేవా యజ్ఞం తలపెట్టడం ఆనంద దాయకం అని రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ ఉద్యమ సింహం, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలతో పండుగ వాతావరణం నెలకొంది. బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో స్థానిక తబిత ఆశ్రమంలో నిర్వహించిన ఈ వేడుకల్లో అనాథ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి, అనంతరం వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం విశేషం. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, ఆశ్రమానికి సుమారు 50 వేల రూపాయల విలువైన నిత్యావసర వస్తువులతో పాటు చిన్నారులకు ఎండ వేడిమి నుండి ఉపశమనం కలిగించేలా ఫ్యాన్లు, కూలర్లను పంపిణీ చేసి ఈటెల రాజేందర్ ఉదారతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ..... ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చి తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెన్నంటి నిలిచి, అలుపెరగని పోరాటం చేసిన ధీశాలి ఈటెల అని కొనియాడారు. రాష్ట్ర తొలి ఆర్థిక మంత్రిగా, ఆరోగ్య శాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, హుజూరాబాద్ గడ్డపై ప్రజాబలంతో గెలిచి నేడు మల్కాజ్గిరి ఎంపీగా దేశస్థాయిలో గళమెత్తుతున్నారని గుర్తుచేశారు. ముఖ్యంగా పేదలు, రైతులు, కార్మికుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసే ఆయన నిబద్ధత అందరికీ ఆదర్శమని, భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, బోడకుంట సుభాష్, తడగొండ నరసయ్య, అరిగల శ్రావణ్, గోగుల రమేష్, చిలువేరు కుమార్, సిలారపు కళ్యాణ్, బూడిద హర్ష, జక్కుల పద్మ, పరకాల మురళి, అంకరి భరత్, పోరండ్ల నాగరాజు, జక్కుల ప్రవీణ్, జక్కన బాలు, గంగరాజు, వంశీ, బియ్యాల మహేందర్, మీస వికాస్, పైడిపల్లి విజయ్ గౌడ్, శ్రీకాంత్, సాయి వంటి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పద్మావతి కాలనీ పగ్గాలు చేపట్టిన నాగండ్ల!!

**● కష్టానికి ఫలితంగా అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నిక ● ఉగాది పర్వదినాన ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం ● రోల్ మోడల్ కాలనీగా తీర్చిదిద్దడమే లక్ష్యం ● అన్ని విషయాల్లో ఆదర్శంగా మారుస్తాం ● సమాజ సేవలో ప్రథమంగా నిలుస్తాం ● స్థానిక కార్పొరేటర్ సహకారంతో ముందుకు సాగుతాము ● కాలనీ ప్రెసిడెంట్ డా.రవి కుమార్ నాగండ్ల**







**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)** సేవలో నిరంతరం తపించే గుణం, కాలనీ అభివృద్ధిపై స్పష్టమైన విజన్, అందరినీ కలుపుకుపోయే తత్వం.. ఇవన్నీ వెరసి డాక్టర్ రవి కుమార్ నాగండ్లని పద్మావతి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష పీఠంపై ఏకగ్రీవంగా కూర్చోబెట్టాయి. గత కొన్నేళ్లుగా కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన అలుపెరుగని పోరాటం, ప్రజల పట్ల చూపే నిరంతర శ్రద్ధకు ఫలితంగా ఈ రోజు కాలనీ పగ్గాలు ఆయన హస్తగతమయ్యాయి. ఆయన ఎన్నిక కేవలం ఒక పదవిని భర్తీ చేయడం మాత్రమే కాదు, పద్మావతి కాలనీని నగరం మొత్తానికి ఒక “రోల్ మోడల్”గా మార్చే సరికొత్త అధ్యాయానికి శ్రీకారం అని స్థానికులు భావిస్తున్నారు. ఈ మేరకు ఉగాది పర్వదినాన కాలనీ వాసుల సమక్షంలో అత్యంత ఘనంగా ఆయన ప్రమాణ స్వీకార మహోత్సవంతో ఈ నూతన శకం ప్రారంభం అయింది. ఈ సందర్భంగా డాక్టర్ నాగండ్ల తన మనోగతాన్ని వెల్లడిస్తూ..... కేవలం మౌలిక సదుపాయాల కల్పనకే పరిమితం కాకుండా, ప్రతి విషయంలోనూ పద్మావతి కాలనీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన కాలనీగా నిలబెడతామని ఉద్ఘాటించారు. “అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, డ్రైనేజీలే కాదు.. ప్రజల మధ్య ఐక్యత, సామాజిక బాధ్యత, పచ్చని పర్యావరణం” అని ఆయన పేర్కొన్నారు. స్థానిక కార్పొరేటర్ సాగి సంతోష్ రావు యొక్క పూర్తి సహకారంతో ప్రభుత్వ పథకాలను కాలనీ గడప గడపకూ చేరవేసేలా, పెండింగ్‌లో ఉన్న ప్రతి పనిని యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమాజ సేవలో ఎప్పుడూ ప్రథమంగా నిలుస్తూ, పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేయడమే తన అంతిమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కాలనీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తూ, సుందరమైన, సురక్షితమైన కాలనీగా తీర్చిదిద్దే ఈ మహా యజ్ఞంలో తాను సైనికుడిలా పనిచేస్తానని డాక్టర్ రవి కుమార్ నాగండ్ల ప్రకటించారు. ఈ మార్పు చూసి పద్మావతి కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, నాగండ్ల నాయకత్వంలో కాలనీకి మహర్దశ పడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈయనతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రెటరీ, ట్రెజరర్, ఇతర కార్యవర్గ సభ్యులు సైతం ప్రమాణ స్వీకారం చేశారు.

# గాజులరామారం సర్కిల్‌లో జోనల్ కమిషనర్ పర్మార్ పింకేష్ కుమార్ తనిఖీ: పారిశుధ్యంపై సీరియస్!

**● సర్కిల్ కార్యాలయం, క్షేత్రస్థాయి పనులను పరిశీలించిన జడ్.సి ● చెత్త రహిత సర్కిల్‌గా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశం.● కార్యాలయంలో సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి.**

**గాజులరామారం, మార్చి 20, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ పర్మార్ పింకేష్ కుమార్ లలిత్ కుమార్ శుక్రవారం గాజులరామారం సర్కిల్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. సర్కిల్‌లో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను సమీక్షించడంతో పాటు, పారిశుధ్య పరిస్థితులను ఆయన స్వయంగా తనిఖీ చేశారు.

**చెత్త రహిత సర్కిల్‌గా లక్ష్యం** పర్యటనలో భాగంగా ప్రాంతంలోని పారిశుధ్య నిర్వహణపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. సర్కిల్‌ను అత్యంత శుభ్రంగా, చెత్త రహితంగా నిర్వహించాలని శానిటేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజీలు, రోడ్ల శుభ్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు.

**కార్యాలయ సౌకర్యాల సమీక్ష** అనంతరం గాజులరామారం సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన కమిషనర్, అక్కడ ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా







అవసరమైన మెరుగుదలలు చేయాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ మరియు యూబీడీ విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీకాంతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నిఖిల్ రెడ్డి, ఏసీపీ సుమిత్ర, డీవై ఈఈ మహాదేవ్ అనురాగ్, యూబీడీ మేనేజర్ విజయ రాణి మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## బడ్జెట్ లో విద్యా రంగానికి కేటాయింపులు ఏవి

### జే.బి.పీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉందని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు.బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యా రంగానికి 15 శాతం నిధులను బడ్జెట్ లో కేటాయిస్తామని హామీ ఇచ్చి కేవలం 8.2 శాతం మాత్రమే నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారని,ఈ అరకొర నిధులు ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవని విమర్శించారు.3,24,234 కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వైద్య రంగానికి కేవలం 13679 కోట్లను మాత్రమే కేటాయించి పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని,జాబ్ క్యాలెండర్ పై ప్రస్తావించలేదని,ఆరు గ్యారంటీ ల అమలు పై బడ్జెట్ లో ఎక్కడ ప్రస్తావన లేదని,ఉద్యోగాలకు సంబంధించిన పీఆర్సీ పై ప్రకటన లేకపోవడం దారుణమన్నారు.రాజీవ్ యువ వికాసానికి పోయిన బడ్జెట్ లో 6 వేల కోట్లు కేటాయించి 6 పైసలు కూడా ఖర్చు చేయలేదని దెప్పిపొడిచారు.ఈ బడ్జెట్ అంకెల గారడి తప్ప సామాన్య,పేద ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని విమర్శించారు.

## శానిటేషన్ నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.

### ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

### ఎం ఎం సి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పిలుపు.



**జవహర్ నగర్, మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శానిటేషన్ నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రాబోవు వేసవి కాలం దృష్ట్యా, కాలనీల శుభ్రత, పరిశుభ్రత, వీధి దీపాల నిర్వహణలో, భద్రతా ప్రమాణాలు పాటించాలని, కీసర సర్కిల్ పరిధిలోని ప్రాంతాలను శానిటేషన్, శుభ్రత, లో ప్రజలకు అవగాహన కలిగించాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ దమ్మాయిగూడ, పిఎస్ రావు నగర్, భవాని నగర్ కాలనీలలో, కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంతతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం పట్ల ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రగతికి పెద్దపీట వేస్తుందని, కీసర సర్కిల్ అభివృద్ధి పదంలో పయనించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం శానిటేషన్ నిర్వహణ నిమిత్తం టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బందికి తగిన సూచనలు జారీ జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కీసర డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు ఘన సన్మానం



**కూకట్ పల్లి,మార్చి 20(వార్తాప్రభ):**ఉగాది పండుగ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్‌పల్లి పోలీసు అధికారులను మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి సీఐ వెంకట సుబ్బారావును శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఎస్సైలు రామకృష్ణ, చంద్రశేఖర్, దీక్షిత్, శ్రీను బాబు, క్రైమ్ ఎస్సై రవీందర్ రెడ్డిని కూడా శాలువాలతో సన్మానించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు పురంధర్ రెడ్డి మాట్లాడుతూ కూకట్‌పల్లి పోలీసు అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, కంటికి రెప్పలా కాపాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీసు శాఖ పనితీరును ప్రశంసిస్తూ సీఐ, ఎస్సైలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి. ప్రసాద్, పురుషోత్తం, సూర్యనారాయణ, నాని, శ్రీధర్ రావు తదితరులు పాల్గొని పోలీసు అధికారులకు అభినందనలు తెలిపారు.

# ఎడిటోరియల్

## గల్ఫ్ దేశాలు మూకుమ్మడి దాడి చేస్తే ఇరాన్ మసి

యుద్ధంలో ఉన్న వాడికి ఏమీ తెలియదు, కళ్ళకు అసలు కనిపించదు. తాను ఏ వైపున ఉన్నాను అన్నది అసలు ఆనదు. యుద్ధం అంటేనే ఒక ఆవేశం, ఒక మోహం. అది కమ్మేసిన తరువాత అంతానికే అడుగులు పడతాయి. ఇపుడు ఇరాన్ పరిస్థితి అలాగే ఉంది. ఫిబ్రవరి 28న ఇరాన్ మీద అమెరికా ఇజ్రాయెల్ కలసి దాడులు చేసి సీనియర్ ఖమేనీ సహా చాల మంది కీలక నేతలను లేపేసినపుడు ప్రపంచమంతా అయ్యో అంది. సానుభూతి చూపించింది. ఆ తరువాత ఇరాన్ చేసిన యుద్ధాన్ని ధర్మం అనుకుంది. కానీ ఇరాన్ తన దారి మరచి గల్ఫ్ దేశాల మీద విరుచుకుపడుతూ వక్ర వ్యూహాలకు తెర తీస్తున్నపుడు మాత్రం అంతర్జాతీయ సమాజంలో ఆందోళన మొదలైంది. తాజాగా కువైట్ లోని అతి పెద్ద చమురు క్షేత్రాల మీద ఇరాన్ దాడి చేసి ప్రపంచానికే వినాశనం తలపెడుతూ పోతూంటే మాత్రం అదే అంతర్జాతీయ సమాజం ఇరాన్ మీద మండిపడుతోంది. ఇరాన్ ని దారికి తేవాల్సిందే అంటోంది. ఇరాన్ దేశం మీద దాడి చేయడం ఎందుకు అని గల్ఫ్ కంట్రీస్ ఇప్పటిదాకా ఆలోచించాయి. షియా దేశంగా ఇరాన్ ఉన్నా మిగిలిన గల్ఫ్ దేశాలు సున్నీ మతాన్ని విశ్వసించినా అల్లా మాట మేరకు ఒట్టు పెట్టి సహనం వహించాయి. సాటి ముస్లిం దేశం మీద దాడి ఎందుకు అని వెనకడుగు వేశాయి తమ ప్రాంతాల స్వీయ రక్షణ కోసం డిఫెన్స్ మోడ్ లోనే ముందుకు సాగాయి. అయితే ఇరాన్ పెచ్చు మీరుతోంది. గల్ఫ్ దేశాల మీద వారి ఆయిల్ నిక్షేపాల మీద వారి వనరుల మీద ఆర్థిక మూలాల మీద బరితెగించి చేస్తున్న దాడులతో అరబ్ దేశాలు తీవ్రంగా ఆగ్రహిస్తున్నాయి. ఇక లాభం లేదని ఇరాన్ కి లాస్ట్ వార్నింగ్ ఇచ్చేశాయి: ఇంతకాలం అరబ్ దేశాల సహనాన్ని చేతకాని తనంగా ఇరాన్ భావిస్తోంది అన్న మాట ఉంది. అయితే అరబ్ దేశాల బలం ఎంతో ఎక్కువ. అవన్నీ మూకుమ్మడిగా వస్తే మాత్రం ఇరాన్ నుసి కాక తప్పదు ఇపుడు అలాంటి పరిస్థితి వచ్చేస్తోంది. తమ మీద అదే పనిగా దాడులు చేస్తూ తమ చమురు శుద్ధి కర్మాగారాలు రవాణా మార్గాలపై ఇరాన్ పెద్ద ఎత్తున విరుచుకుపడుతూంటే ఇక చేతులు ముడుచుకుని కూర్చోలేమని అరబ్ దేశాలు అంటున్నాయి. సహనానికి అయినా ఒక హద్దు ఉంటుందని గట్టిగానే ఇరాన్ కి చెప్పదలచాయి. అందుకే ఇక ఎదురు దాడికి మేము రెడీ అంటున్నాయి. ఇరాన్ యుద్ధం కాదు కానీ అరబ్ దేశాలకు ఆర్థికంగా పెద్ద దెబ్బ పడుతోంది. పశ్చిమాసియాలో పరిస్థితులు రోజు రోజుకూ దారుణంగా మారుతున్నాయి. ఇక ఇరాన్ అయితే వరసబెట్టి సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ వంటి దేశాల మీద దాడులు పెద్ద ఎత్తున చేస్తోంది. ఇందుకోసం డ్రోన్లు, క్షిపణులని బాగా వినియోగిస్తోంది. అరబ్ దేశాలకు చెందిన ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీసేందుకు ఇరాన్ సిద్ధపడడంతో అరబ్ దేశాలు కూడా ఇక తెగించాల్సిందే అని నిర్ణయించుకున్నాయి. అరబ్ దేశాలకు ఈ ఇరవై రోజులలోనే ఆర్థికంగా కునారిల్లే విధంగా దెబ్బ పడింది. చాశ్రీంశీ =ఘుం – అహ్మదాబాద్ ఎయిర్ క్రాష్ ట్విస్ట్.. 11 ఏళ్లుగా కొనసాగుతున్న లోపాలు బయటకు!. సౌదీ అరేబియా మండిపోతోంది : అంతర్జాతీయ చమురు సరఫరాలో ఏకంగా ఇరవై శాతం వాటా కలిగిన హోర్ముజ్ జల సంధి మూసుకుని పోవడం పెద్ద ఇబ్బందిగా ఉంది అంతే కాదు కేవలం ఒక్క వారం తేడాలో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 39 శాతం పెరిగి, బ్యారెల్‌కు 110 డాలర్ల పైకి చేరిందని చెబుతున్నారు. దాంతో ఇపుడు సౌదీ అరేబియా మండిపోతోంది. ఇరాన్ కి ఆ వేడిలో ఒక ఘాటు హెచ్చరిక జారీ చేసింది. మా సహనం అనంతం అన్నది ఏ మాత్రం కాదని స్పష్టం చేస్తోంది. ఇపుడు మా ఆర్థిక వనరులపై దాడులు జరిగితే మేము చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తోంది. ఆ మీదట సైనిక చర్యకు సైతం సిద్ధమని అల్టిమేటం జారీ చేయడం ఇరాన్ కి భారీ షాక్ అని చెప్పాల్సిందే ఇరాన్ చితికి చిద్రమే : అరబ్ దేశాల ఆగ్రహం ముందు ఇరాన్ విలవిలలాడాల్సిందే అని అంటున్నారు. సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, బహ్రెయిన్ వంటి గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ దేశాలు అన్నీ ఒక్కటై అమెరికా ఇజ్రాయెల్ మద్దతుతో ఇరాన్ పైన భారీ స్థాయిలో విరుచుకుపడితే ఏమవుతుంది అన్నది ఎవరికైనా సులువుగానే అర్థం అవుతుంది. ఇరాన్ చితికి చిద్రమవుతుంది. ఇరాన్ మళ్ళీ బతికి బట్టకట్టాలంటే ఎన్ని దశాబ్దాలు పడుతుందో అన్నది ఒక మాట అయితే అసలు ఆ దేశం ఉనికిలో ఉంటుందా అన్నది మరో మాట. ఇవన్నీ రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తూ చెబుతున్న విషయాలు. ఇక ఒక వైపు అరబ్ దేశాలు మరో వైపు అమెరికా ఇజ్రాయెల్ కలిస్తే కనుక ఇరాన్ అణు కేంద్రాలు కుప్ప కూలుతాయి. అలాగే ఇరాన్ క్షిపణి లాంచ్ ప్యాడ్ లు విధ్వంశం అవుతాయి. అదే సమయంలో ఇరాన్ కూడా తన వద్ద ఉన్న భారీ క్షిపణి నిల్వలని బయటకు తీస్తుందని అంటున్నారు. ఆ మీదట డ్రోన్లతో గల్ఫ్ దేశాలలోని విమానాశ్రయాలు, హోటళ్లు, డీశాలినేషన్ ప్లాంట్లపై దాడి చేసే ప్రమాదం ఉందని కూడా చెబుతున్నారు. ఇలా మూడవ ప్రపంచ యుద్ధానికి ఈ పరిణామం దారి తీసినా తీయవచ్చు అని అంటున్నారు. గల్ఫ్ దేశాలు సంగతేంటి : ఇలా యుద్ధం అన్నది మొదలైతే కనుక అది గల్ఫ్ ప్రాంతానికే పరిమితం కాదని అంటున్నారు. సుదీర్ఘ కాలం యుద్ధం కొనసాగితే మాత్రం గల్ఫ్ దేశాల జీడీపీ ఏకంగా 5 నుంచి 14 శాతం దాకా పడిపోయే ప్రమాదం ఉందని అంటున్నారు. అదే సమయంలో దుబాయ్, దోహా వంటి పర్యాటక , వ్యాపార కేంద్రాలకు వెళ్లేందుకు పెట్టుబడిదారులు ఆలోచిస్తారని అంటున్నారు. ఇక గల్ఫ్ దేశాల ఇమేజ్ ఒక్కసారిగా దెబ్బ తింటుందని అంటున్నారు అదే విధంగా ప్రపంచవ్యాప్తంగా ఆహార , ఇంధన ధరలు పెరుగుతాయని అంటున్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ ను పురస్కరించుకొని ముస్లిం సోదర, సోదరీమణులకు, ముస్లిం కుటుంబాల వారికి విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని ) రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రంజాన్ పండుగ నేపథ్యంలో ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అల్లాహ్ కరుణ ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ.. రంజాన్ ముబారక్" తెలిపారు. నియమ నిబంధనలతో ముస్లిం సోదరులు చేసిన రంజాన్ ఉపవాస దీక్షలు వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్య, ఐశ్వర్యాలను ప్రసాదించాలని అల్లాహ్ ను తాను సైతం ప్రార్థిస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

## ప్రజా సౌకర్యమే నా ప్రాధాన్యత - స్పెషల్ ఆఫీసర్ డా. జి. లక్ష్మీశా





**విజయవాడ పశ్చిమ మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్‌గా డా. జి. లక్ష్మీశా శుక్రవారం ఉదయం వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని స్పెషల్ ఆఫీసర్ చాంబర్‌లో శుక్రవారం దుర్గగుడి ఆలయ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వీఎంసీ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీఎంసీ స్పెషల్ ఆఫీసర్ మరియు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశా మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , తనను స్పెషల్ ఆఫీసర్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ నగరాన్ని సీఎం ఎప్పుడు "గేట్ వే టు అమరావతిగా" పేర్కొంటారని , అందుకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, ప్రజా సౌకర్యాలను విస్తరించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం, విభాగాధిపతులతో సమావేశం నిర్వహించి, నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రాజెక్టులు మరియు వివిధ కార్యక్రమాలపై సమీక్షించారు. నగరాభివృద్ధికి సంబంధించి ప్రాధాన్యత ఉన్న అంశాలను గుర్తించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు మరియు ఇతర కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షణలో నగర స్థాయిని నిలుపుకోవడానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి, వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని వివిధ శాఖలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఈవో శీనా నాయక్, అడిషనల్ కమిషనర్లు డా. డి. చంద్రశేఖర్, ఎ. రవీంద్రరావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ (ఇన్‌చార్జ్) పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి, జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. విజయలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె. శ్రీనివాస్, ఏ. శ్రీనివాసరెడ్డి, జి సామ్రాజ్యం, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ గోపాల నాయక్, డాక్టర్ అన్నపూర్ణ, అసిస్టెంట్ కమిషనర్లు ఏ యు బి శర్మ, హెలెన్, డి ఎస్ ఎస్ శ్రీనివాస్ , బయాలజిస్ట్ కామేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. హరీష్, మేనేజర్ ప్రభావతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యేమినేని వెంకటరమణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కారం



**విజయవాడ పశ్చిమ మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నాలుగు దశాబ్దాలుగా జర్నలిజంలో సేవలందిస్తూ, ఈతరం జర్నలిస్టులకు మార్గదర్శిగా ఉపయోగపడే రెండు అరుదైన పుస్తకాలను రచించిన జర్నలిస్టు, రచయిత, కాలమిస్టు యేమినేని వెంకటరమణ సాహిత్యాన్ని, జర్నలిజంలో ఆయన చేస్తున్న సేవల్ని గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉగాది సందర్భంగా 'ఉగాది' పురస్కారంతో సత్కరించింది. గురువారం విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన ఉగాది వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా ఉగాది పురస్కారం అందుకున్నారు యేమినేని వెంకటరమణ. ఈ పురస్కారానికి రూ.10,000 రూపాయల నగదు, తెలుగుతల్లి జ్ఞాపిక, శాలువా, సర్టిఫికెట్టుఅందజేశారు. యేమినేని సుబ్బారావు-శ్రీమతి యశోదమ్మ దంపతులకు ప్రస్తుత బాపట్ల జిల్లా యేమినేనివారిపాలెంలో 1962లో జన్మించిన వెంకటరమణ బియస్సీ చదివారు. 1979లో తొలి కవితకు శ్రీకారం చుట్టారు. 2022లో జర్నలిస్టుగా నా జ్ఞాపకాల సవ్వడి, 2025లో రమణీయం వంటి విలువైన పుస్తకాలు రాశారు. 1990లో విలేకరిగా ఆంధ్రభూమిలో మొదలైన వెంకట రమణ జీవన ప్రస్థానం నేటికీ జర్నలిజంలోనే కొనసాగుతోంది. ప్రస్తుతం వార్తాప్రభ దినపత్రికలో స్టేట్ బ్యూరోగా సేవలందిస్తున్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా, కృష్ణవేణి స్విమ్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా కొనసాగుతున్నారు. వివిధ జర్నలిస్టు సంఘాల్లో పని చేసిన యేమినేని వెంకటరమణ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. వేము సాహితీ సాంస్కృతిక సేవాసంస్థ నుండి 'సృజనసామ్రాట్', 'సామాజిక సామ్రాట్' బిరుదుల్ని పొందారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన 'జాతీయ సాంస్కృతిక ఉత్సవా'ల్లో కీలకపాత్ర వహించారు. ప్రస్తుతం నవమల్లెతీగ మాసపత్రికలో 'రమణీయం' కాలమిస్టుగా తన రచనలు కొనసాగిస్తున్నారు. యేమినేని వెంకటరమణ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కారం అందుకున్న సందర్భంగా నవ్యాంధ్ర రచయితల సంఘం జనరల్ సెక్రెటరీ, మల్లెతీగ పత్రిక సంపాదకులు కలిమిశ్రీ, కోశాధికారి చొప్పా రాఘువేంద్రశేఖర్ సీనియర్ జర్నలిస్టులు నిమ్మరాజు చలపతిరావు, ఇస్కా రాజేష్ బాబు, అంతిమతీర్పు ప్రసాద్ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇళ్ళు, ఇళ్ల స్థలాలకై మార్చి 24 సిపిఐ ఆధ్వర్యంలో జరగనున్న కలెక్టర్ గారికి అర్జీల సమర్పణ

**కార్యక్రమాన్ని జయప్రదం చేయండి...జి.కోటేశ్వరరావు**





**విజయవాడ పశ్చిమ మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగరంలోని ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ళు, ఇళ్లస్థలాల సాధనలో భాగంగా ఈనెల 24 తేదీన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ, విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో అర్జీదారులు నేరుగా కలెక్టర్ కి అర్జీలు అందచేసే కార్యక్రమానికి ఇళ్ళు లేని పేదలు వారి అర్జీలతో కలెక్టర్ కార్యాలయమునకు తరలి రావాలని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరావు పిలుపునిచ్చారు. మార్చి 24 న జరగనున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగరంలోని 50 డివిజన్ లో పరిధిలో అర్జీలను పూరించే కార్యక్రమం నిర్వహిచడం జరిగింది. ఈ సందర్భముగా కోటేశ్వరరావు మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయంలో కూటమి నేతలు రాష్ట్రంలోని ఇళ్ళు లేని పేదలకు గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, నగరాలలో 2 సెంట్ల నివాసస్థలం ఇస్తాము అలాగే అందలి ఇళ్ల నిర్మాణానికి 4 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రావడం జరిగిందని. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు గడుస్తున్నా ఎక్కడ సెంటు భూమి పంచకుండా నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించాడని నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ), రాష్ట్ర సమితి ఇళ్ళు లేని పేదలకు గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, నగరాలలో 2 సెంట్ల ఇళ్ల స్థలాన్ని కేటాయించి అందలి ఇళ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 24 తేదీన రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా కేంద్రాలలో జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో ఇళ్ళు లేని పేదల చేతే అర్జీలని పూర్తి చేపించి స్వయంగా కలెక్టర్ కి అర్జీలను సమర్పించే కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో విజయవాడ నగరంలో ఈ నెల 24 తేదీ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అర్జీల సమర్పణ నిర్వహిస్తున్నామని ఇందుకు సన్నదంగా గానే శుక్రవారం నుండి నగర వ్యాప్తముగా పలు డివిజన్లలో అర్హులైన వారి చేత అర్జీలు పూర్తి చేసే కార్యక్రమం ప్రారంభించామని తెలియజేసారు. ఇళ్ళు లేని నిరుపేదలు, గత ప్రభుత్వ హయాంలో 1 సెంటు వచ్చిన లబ్ధిదారులు ఈ అర్జీలు పూర్తి చేసి 24 తేదీన జరగనున్న కార్యక్రమంలో పాల్గొని స్వయంగా కలెక్టర్ గారికి వారి అర్జీలను అందలేయాలని కోరారు. 50 డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు , తాడి పైడయ్య, డివిజన్ కార్యదర్శి మోకా దుర్గారావు స్థానిక నాయకులు టంగుటూరి ధనుంజయ్, పోలాసి వెంకటేశ్వరరావు, బల్ల నరసింహరాజు, వాతడి వెంకట రమణ, కె.సురేష్, గాడి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ గాలులు,వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు

**పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య...**





**పెనుగంచిప్రోలు, మార్చి 20( వార్త ప్రభ )** రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం, ప్రతి నష్టపోయిన రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తాం అని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో ఇటీవల కురిసిన భారీ గాలులు, వర్షాల ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన పంట పొలాలను పెనుగంచిప్రోలు గ్రామంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, రైతు సంఘాల నాయకులు, కూటమి నాయకులతో కలిసి దెబ్బతిన్న అరటి, బొప్పాయి, మొక్కజొన్న పంటలను పరిశీలిస్తూ రైతుల సమస్యలను తెలుసుకున్నారు. బాధిత రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పంట నష్టం తీవ్రతపై వివరాలు అడిగి తెలుసుకొని, వారి ఆవేదనను వినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్తాతయ్యమాట్లాడుతూనష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం తరఫున సరైన నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అధికారులను వెంటనే అప్రమత్తం చేసి, నష్టాల అంచనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి నష్టపోయిన రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతులకు అండగా నిలబడటం తమ బాధ్యత అని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ప్రభుత్వం రైతులకు సహాయం అందిస్తుందని రైతులకు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య, అధికార ప్రతినిధి నల్లమోలు వెంకట శివ రామప్రసాద్, ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు, నీటి సంఘం అధ్యక్షులు1 కర్లనాగేశ్వరరావు, 2 అధ్యక్షులు యలమందల నరసింహారావు ( జనసేన నాయకులు )3 అధ్యక్షులు నల్లపు నేని తిరుపతి రావు,4 అధ్యక్షులు నూతల పాటి కృష్ణ, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు, గింజుపల్లి వెంకటేశ్వరరావు. ముసిబోయిన కృష్ణ మోహన్ మరియు రైతు సంఘం నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల కంటితుడుపు చర్యలతో గొంతు నొక్కితే సహించేది లేదు

**రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ లంకా గోవిందరాజులు హెచ్చరిక**



**విజయవాడ పశ్చిమ మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ మరియు ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లంకా గోవిందరాజులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం విజయవాడలో ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలను ఎండగట్టారు.?ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి ?మోసపూరిత ప్రకటనలు వద్దు రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో 99 వేల ఖాళీలు ఉన్నాయని ప్రభుత్వ గణాంకాలే (నిధి పోర్టల్) చెబుతుంటే, కేవలం 10,000 పోస్టులతో సరిపెట్టడం నిరుద్యోగ యువతను అవమానించడమే అని అయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వం తక్షణమే ఖాళీగా ఉన్న 99 వేల పోస్టులతో మెగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల, ప్రస్తుత ప్రభుత్వ జాప్యం వల్ల వేలాది మంది అభ్యర్థులు వయోపరిమితి దాటిపోయే స్థితిలో ఉన్నారు. తక్షణమే గరిష్ట వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచి వారికి న్యాయం చేయాలి అని డిమాండ్ చేసారు. ఉగాది సందర్భముగా రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ఒక ప్రహసనంగా ఉందని అయన ఎద్దేవా చేసారు. నోటిఫికేషన్ ఎప్పుడు? పరీక్ష ఎప్పుడు? ఫలితాలు ఎప్పుడు? అనే స్పష్టత లేని జాబ్ క్యాలెండర్లతో నిరుద్యోగుల కంటితుడుపు చర్యలను నిరుద్యోగ జేఏసీ అంగీకరించదు. ప్రతి పోస్టుకు ఖచ్చితమైన టైమ్ లైన్ విధించి. ఖాళీలను భర్తీచేయాలి, అలాగే ?ఎన్నికల హామీలను విస్మరిస్తే పతనం తప్పదు: అధికారంలోకి వచ్చేందుకు నిరుద్యోగులను పావులుగా వాడుకుని, ఇప్పుడు వారిని నట్టేట ముంచాలని చూస్తే సహించేది లేదు. ఉద్యోగం అయినా ఇవ్వండి లేకపోతే మీ ఎన్నికల హామీ మేరకు నెలకు 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి అయినా ఇవ్వాలి లేకపోతే ఏపీ నిరుద్యోగ జెఏసిగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ శక్తులను ఏకంచేసి త్వరలో రాష్ట్రవ్యాప్త ఉద్యమ కార్యాచరణకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.

## పేద విద్యార్థులకు,వృద్ధులకు నూతన వస్త్రముల పంపిణీ



**విజయవాడ మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డెమొక్రటిక్ పిఆర్టియు జాతీయ ఉపాధ్యాయ సేవాదళ్ సంయుక్త సహకారం తో పవిత్ర రంజాన్ పర్వదిన నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్షులు డా. డి శ్రీను ఆధ్వర్యంలో పెండ్యాల గ్రామంలో పేద విద్యార్థులకు వృద్ధులకు. నూతన వస్త్రాలకు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. స్థానిక సాయి సరస్వతి విద్యాలయం లో నిర్వహించబడిన ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ పెద్దలు షబ్బీర్ అలీ మాట్లాడుతూ డెమొక్రటిక్ పి ఆర్ టి యు జాతీయ ఉపాధ్యాయ సేవాదళ్ ఆధ్వర్యం లో పేద విద్యార్థులకు వృద్ధులకు పవిత్ర రంజాన్ మాస నేపథ్యంలో నూతన వస్త్రాలను పంపిణీ చేయడం. అభినందనీయమని విద్యార్థులకు చిన్నతనం నుండి తోటి వారికి సహాయం చేసే మంచి లక్షణాన్ని అలవాటు చేయాలని ఉపాధ్యాయుల ను కోరారు. రాష్ట్ర సంఘ అధ్యక్షులు డి శ్రీను మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సేవాదళ్ ఆధ్వర్యంలో రంజాన్ మాసంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందని ఈ సంవత్సరం పేద విద్యార్థులకు వృద్ధులకు. నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు ఎస్కే రఫీ, షేక్ జాఫర్, పవన్ కుమార్, డి.పి.ఆర్ టి.యు, నాయకులు కే శ్రీనివాసరావు, విద్యా సాగర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మచిలీపట్నం సమీపంలో భూములకు భూ సమీకరణ విధానం అమలు చేయాలి

**ప్రభుత్వానికి ప్రముఖ కాపు నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ సూచన**



**విజయవాడ పశ్చిమ మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం ప్రాంతంలో ఏపీ మారి టైం బోర్డు తీసుకునే భూములను భూ సమీకరణతో తీసుకుంటే అక్కడ భూములు ఉన్నవారికి మేలు జరుగుతుందని ప్రముఖ కాపు నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో దాదాపు 9500 ఎకరాల భూములను ఏపీ మారిటైం బోర్డు తీసుకొని మచిలీపట్నం పోర్టు అనుబంధ పరిశ్రమల స్థాపనకు సన్నాహాలు జరుగుతున్నాయని ,ఈ మేరకు మంగినపూడి తదితర 10 గ్రామాల్లో ప్రస్తుతం భూముల సర్వే జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మచిలీపట్నం నార్త్ మండల తహసిల్దార్ పరిధిలో ఈ భూముల సర్వే జరుగుతుందని ఆకుల శ్రీనివాస్ వివరించారు. ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఎకరా భూమి ధర మూడు కోట్ల రూపాయల వరకు ఉందని, ఒకవేళ భూ సేకరణలో కనుక తీసుకుంటే రైతులకు అక్కడి భూ యజమానులకు నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. అదే రాజధాని అమరావతి కోసం చేసిన రీతిలో భూ సమీకరణ విధానంలో గనక భూములను సేకరిస్తే రైతులకు పారిశ్రామిక వాణిజ్య ప్రాంతంలో భూమితో పాటు ఇళ్లకు సంబంధించిన స్థలాన్ని కూడా ఇవ్వడానికి అవకాశం ఉంటుందని ఆకుల పేర్కొన్నారు. కావున ప్రభుత్వం ఈ ప్రాంతంలోని భూ యజమానులు నష్టపోకుండా భూ సమీకరణ వైపు మొగ్గు చూపిస్తే బాగుంటుందని పలువురు భూ యజమానులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. తన సూచనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్ల నుంచి తమ భూములను నమ్ముకుని జీవనం సాగిస్తున్న అక్కడివారికి ఒకవేళ ప్రభుత్వం వారి భూములను తీసుకుంటే వారు మరింత గౌరవప్రదంగా జీవనం సాగించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు.

# 44 వ డివిజన్లో ఐదేళ్ల కాలంలో రూ.10 కోట్ల తో అభివృద్ధి పనులు పూర్తి

**44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి**

**మాజీ మంత్రి వెలంపల్లి తీరును ఎండగట్టిన మైలవరపు దుర్గారావు**



**విజయవాడ పశ్చిమ మార్చి 19:** (వార్తా ప్రభ ప్రతినిధి)గత ఐదేళ్ల తన పదవీకాలంలో 44వ డివిజన్లో దాదాపు 10 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చెప్పారు. గురువారం చెరువు సెంటర్లోని తన కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్ల కాలంలో 44వ డివిజన్ సమగ్ర అభివృద్ధి కోసం తాను, తన భర్త మైలవరపు దుర్గారావు కృషి చేయడం జరిగిందన్నారు. తనకు కార్పొరేటర్ గా టికెట్ ఇచ్చిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు చెప్పారు. అలాగే విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, పశ్చిమ శాసనసభ్యులు వై.సుజనా చౌదరి మార్గదర్శకత్వంలో డివిజన్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ఆమె వివరించారు. కార్పొరేటర్ గా తన పదవీకాలం ముగిసినప్పటికీ 44 డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, డివిజన్ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని రత్నకుమారి చెప్పారు. తెలుగుదేశం 44 డివిజన్ నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ తన సతీమణి రత్న కుమారికి కార్పొరేటర్ గా అవకాశం కల్పించిన డివిజన్ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటామని చెప్పారు. కార్పొరేటర్ గా పదవి కాలం పూర్తయినా ప్రతినిత్యం డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పనిచేస్తున్నామని, డివిజన్లో సుమారు 10 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. డివిజన్లో పలుచోట్ల సిసి రోడ్ల నిర్మాణం, కొండ ప్రాంతాల్లో రోడ్లు, మెట్లు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే చెరువు సెంటర్లో బూస్టర్ ఏర్పాటు చేయడం ద్వారా మోటార్ లేకుండా ఫస్ట్ ఫ్లోర్ వరకు ఇళ్లకు మంచినీరు అందజేస్తున్నామని ఆయన చెప్పారు .ఇంకా డివిజన్లో కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. డివిజన్ ప్రజల అభివృద్ధి పనుల కోసం తాము కూటమి ప్రభుత్వంలోకి వచ్చినప్పటి నుంచి కక్ష కట్టిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు తమ డివిజన్లో ఎటువంటి అభివృద్ధి పనులు జరగకుండా చూసేందుకు పలుమార్లు అడ్డుకున్నారని చెప్పారు. 44 డివిజన్ చెరువు సెంటర్ లో ఉన్న వాటర్ ట్యాంకు రిపేరు పనులను, అలాగే లేబర్ కాలనీలోని మోడ్రన్ మ్యాక్స్ పక్కన ఉన్న రోడ్డు పనులను స్టాండింగ్ కమిటీలో ఆమోదం పొందకుండా వెలంపల్లి శ్రీనివాసరావు అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. పనులను అడ్డుకోవడం పై వెలంపల్లి ని, వైసిపి నాయకులను డివిజన్ ప్రజలు నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. చీటికిమాటికి అబద్ధాలు చెబుతూ వెలంపల్లి శ్రీనివాసరావు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. తమను ప్రలోభాలకు లొంగి పార్టీ మారామని ఆరోపిస్తున్న వెల్లంపల్లి ఎన్నిసార్లు ప్రలోభాలకు లొంగి తాను పార్టీలు మారడం జరిగిందో ప్రజలకు వివరించాలని దుర్గారావు అన్నారు. 44వ డివిజన్ అభివృద్ధికి తమకు సహకరించిన ఎంపి కేశినేని శివనాద్, ఎమ్మెల్యే వై.సుజనా చౌదరి, అలాగే నగరపాలక సంస్థ కమిషనర్లకు, అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యుత్ ఘాతుకానికి లారీ డ్రైవర్ మృతి.



**మచిలీపట్నం మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం పోతేపల్లి ఉల్లిపాలెం కు చెందిన బావిశెట్టి నాగరాజు (53) లారీ డ్రైవర్ ఎలక్ట్రికల్ షాక్ తో గురువారం మృతి చెందాడు. సేకరించిన వివరాల ప్రకారం కాలేఖాన్ పేట లో రామ్ సాయి రొయ్యలు కంపెనీ వద్ద లారీ తో తీసుకువచ్చిన లోడ్ దింపుతుంటే పైనే ఉన్న హై టెన్షన్ వైర్లు లారీకి తగలడంతో విద్యుత్ ఘాతుకం తో లారీ డ్రైవర్ మృతి చెందాడు. మృతదేహాన్ని మచిలీపట్నం సర్వజన ఆస్పత్రికి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఇనుకుదురుపేట పోలీసులు. లారీ డ్రైవర్ మృతి ఉల్లిపాలెంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. నాగరాజు అకాల మరణం కుటుంబ సభ్యులను తీవ్రంగా కలచి వేసింది. కుటుంబ సభ్యులు ,బంధువులు, స్నేహితులు కన్నీటి పర్యంతమయ్యారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ఉగాది పురస్కారం పొందిన తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వేద పండితులకు అభినందనలు



**పెనుగంచిప్రోలు, మార్చి 20( వార్త ప్రభ )** రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాల్లో భాగంగా గురువారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఉగాది పురస్కారాల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ సంబంధించి పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ వేద పండితులు (అధర్వణ వేదం ) దిలీప్,శర్మ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని పొందారు. కాగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ పురస్కారాన్ని పొందిన దిలీప్ శర్మను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య దేవస్థానం మాజీ చైర్మన్ నూతలపాటి చెన్నకేశవరావు, కాకాని శ్రీనివాసరావు,వాసిరెడ్డి బెనర్జీ, కర్ల వెంకటనారాయణ, ఇంజం చెన్నకేశవరావు. మండల ప్రెస్ క్లబ్ సభ్యులు,ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు, ఆలయ కార్య నిర్వహణ అధికారి మరియు వేద పండితులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## దక్షిణ భారత హ్యాండ్ బాల్ పోటీలకు కృష్ణా యూనివర్సిటీ జట్టు



**విజయవాడ పశ్చిమ, మార్చి 20:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 22 నుంచి కేరళలోని మహాత్మాగాంధీ యూ నివర్సిటీలో జరుగబోయే దక్షిణ భారత విశ్వవిద్యాలయాల హ్యాండ్ బాల్ పోటీలకు కృష్ణా యూనివర్సిటీ మహిళల జట్టు ఎంపికైనట్లు పోటీల ఛైర్ పర్సన్, కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి తెలిపారు. మార్చి 4వ తేదీన జరిగిన అంతర్ కళాశాలల హ్యాండ్ బాల్ పోటీల ఆధారంగా ఈ జట్టును ఎంపిక చేసామన్నారు. ఈ జట్టులో కేబీఎన్ కళాశాల నుంచి ఎం. నందిని, కె.నందిని, డి.స్వాతి, బి.సత్య, ఆర్. డింపుల్ దీప్తి, టి. అరుణ నాగదుర్గ; సిద్ధార్థ మహిళా కళాశాల నుంచి ఎల్. షైనీ, ఎ.ఎస్తేరు రాణి; విజయ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నుంచి ఎస్ కె. ఆశ, కె. మౌనిక, జి. పుణ్య. శ్రీ పద్మావతి మహిళా కళాశాల (మచిలీపట్నం) నుంచి సిహెచ్. డోలా నందిని; మేరీస్ స్టెల్లా కాలేజ్ నుంచి బి.నీహారిక, ఆర్. గీతాంజలి; డాక్టర్ ఎల్ హెచ్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నుంచి ఆర్. భువనేశ్వరి; వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నుంచి పి. యువ దేవిక ఎంపికైనట్లు చెప్పారు. జట్టుకు మేనేజర్, కోచ్ గా కె.బి.ఎన్ కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి. హేమచంద్రరావును యూనివర్సిటీ నియమించిందని పేర్కొన్నారు.

## గంగానమ్మ జాతరలో జనసేన నేత వెంకటేష్ మజ్జిగ పంపిణీ



**కోడూరు, మార్చి 20 (వార్తా ప్రభ)** :కోడూరు గంగానమ్మ జాతరకు వచ్చు భక్తుల దాహార్తి తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో కోడూరు మండల జనసేన నేత బచ్చు వెంకటేష్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు.ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవ దృక్పథంతో మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేసిన బచ్చు వెంకటేష్ ను వెంకట్రామ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యువత ఆశలకు కొత్త రెక్కలు తొడిగేలా జాబ్ క్యాలెండర్

**● జాబ్ క్యాలెండర్ పై హామీ ఇచ్చాం అమలు చేసి చూపించాం ● 20 లక్ష ఉద్యోగాల కల్పన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి ● వైసీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి ● మచిలీపట్నాన్ని అభివృద్ధికి కేరాఫ్ గా మోడల్ పట్టణంగా మార్చి చూపిస్తానన్న మంత్రి కొల్లు రవీంద్ర .**



**మచిలీపట్నం మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉగాది పర్వదినాన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ యువతలో కొత్త రెక్కలు తొడిగిందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. టీడీపీ మచిలీపట్నం నియోజకవర్గ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. యువతకు ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్లకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేసి వారి ఆత్మహత్యలకు కారణమయ్యారు. ఎన్సీఈఆర్టీ నివేదిక ప్రకారం గత ఐదేళ్లలో 4,000 మందికి పైగా నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనపై దృష్టి పెట్టాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. రెండేళ్లలోనే 6,28,347 ఉద్యోగాలు కల్పించాం. ఉగాది సందర్భంగా ప్రకటించిన జాబ్ క్యాలెండర్ లో గ్రూప్-1, గ్రూప్-2 కలిపి 600 పోస్టులు, కానిస్టేబుల్ ఉద్యోగాలకు 1,000 పోస్టులు, ఎక్సైజ్ కానిస్టేబుల్లకు 400 పోస్టులతో నోటిఫికేషన్లు విడుదల చేశాం. ఎంఎస్ఎంఈ రంగం ద్వారా 2,48,096 ఉద్యోగాలు కల్పించాంమచిలీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధిని వైసీపీ నాయకులు నిర్లక్ష్యం చేశారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా పని చేసిన పేర్నినాని మచిలీపట్నం నియోజకవర్గానికి చేసిందేమిటి? కొడుకుతో గంజాయి అమ్మకాలు చేయించి, యువత జీవితాలను చిత్తు చేశాడు. మద్యం షాపులన్నీ గంపగుత్తగా హస్తగతం చేసుకుని జేబులు నింపుకున్నాడు. వైసీపీ ఆఫీసుల కోసం భూములు కేటాయించుకున్నారు తప్ప.. భోగరాజు పట్టాభిసీతారామయ్య స్మారక భవనం నిర్మాణానికి యూనియన్ బ్యాంకు ముందుకొచ్చినా.. పనులు చేయకుండా అడ్డుకున్నారు. కానీ నేడు మచిలీపట్నం మున్సిపాలిటీకి స్పెషల్ ఆఫీసర్గా బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజునే జిల్లా కలెక్టర్ ఆ స్మారక భవనం ఫైల్పై సంతకం చేయడం అభినందనీయం. ఈ భవనం నిర్మాణం ద్వారా స్థానిక యువతకు శిక్షణ, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని పేర్కొన్నారు.రామానాయుడుపేట సెంటర్లో గతంలో ప్రజారాజ్యం దిమ్మ ఉంటే.. దాన్ని నేడు జనసేన దిమ్మ కట్టుకుంటే దాన్ని కూడా పేర్ని నాని రాజకీయం చేస్తున్నాడు. పోలీసులపై తిరుగుబాటు చేస్తున్నాడు. బందరు పేర్ని నాని జాగీరు అనుకుంటున్నాడేమో. రాష్ట్రంలో నడుస్తున్నది జగన్ రెడ్డి బందిపోటు రాజ్యం కాదు. ప్రజలు ఎన్నుకున్న కూటమి ప్రభుత్వం అని హెచ్చరించారు. బందరులో మద్యం వ్యాపారంలో ఏదో జరిగిపోతోందని మాట్లాడుతున్న పేర్ని నాని.. గతంలో వారి మద్యం షాపులో కల్తీ జరుగుతోందనే సమచారంతో వెళ్లిన అధికారులపై దాడి చేయడం వాస్తవం కాదా. అలాంటి వాళ్లు కూడా ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. బెల్ట్ షాపులు, మద్యం పాలసీపై వైసీపీ నేతల విమర్శలను ఖండించారు. ఎక్కడైనా అవకతవకలు కనిపిస్తే వెంటనే ఎక్సైజ్ శాఖ ద్వారా విచారణ జరిపిస్తున్నాం. రాష్ట్రంలో పారదర్శకమైన మద్యం విధానం అమలు చేస్తున్నాము. వైసీపీ హయాంలో రూ.3500 కోట్ల అవకతవకలు జరిగాయని సుప్రీమ్ కోర్టు కూడా తీవ్రంగా పరిగణించింది. కూటమి ప్రభుత్వం పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఎక్సైజ్ పాలసీని అమలు చేస్తోంది. ఉగాది పండుగ రోజున మంత్రి నారా లోకేశ్ తనయుడితో కలిసి ఇంట్లో పూజగదిలో పూజ చేస్తుంటే.. దాన్ని కూడా క్షుద్ర పూజ అంటూ వ్యాఖ్యానించడం అత్యంత దుర్మార్గం. హైందవ సంప్రదాయాలపై కనీసం కూడా నమ్మకం లేని జగన్ రెడ్డిని వంత పాడుతున్నాడు. హైందవ సంప్రదాయాలపై జగన్ రెడ్డికి ఉన్న నమ్మకమేంటో నిన్న పూజల సందర్భంగా బట్టబయలైంది. వైసీపీ డ్రామా కంపెనీకి కాలం చెల్లిపోయింది. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కాకపోయినా.. ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ అభివృద్ధిని అడ్డుకుంటామని ప్రయత్నిస్తే మాత్రం ఏమాత్రం సహించేది లేదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## విశాఖపట్నం గాజువాక లో 'కలర్స్ 2.0' ప్రారంభం

**● ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ హీరోయిన్ ఈషా రెబ్బ ● 54వ బ్రాంచీ లాంచ్ చేసిన 'కలర్స్ హెల్త్ కేర్ ● అత్యుత్తమ టెక్నాలజీతో 'కలర్స్ 2.0' వెల్నెస్ సేవలు. -కలర్స్ యాజమాన్యం**






**విశాఖపట్నం: మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రముఖ వెల్నెస్, హెల్త్కేర్ సంస్థ 'కలర్స్ తన నూతన కాన్సెప్ట్ బ్రాంచ్ 'కలర్స్ 2.0'ను విశాఖపట్నం గాజువాకలో శుక్రవారం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హీరోయిన్ ఈషా రెబ్బ రిబ్బన్ కట్ చేసి బ్రాంచ్ను ఆవిష్కరించారు. ఇది సంస్థకు చెందిన 54వ బ్రాంచ్ కావడం విశేషం.ఈ సందర్భంగా ఈషా రెబ్బ మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యం, అందంపై శ్రద్ధ అత్యంత అవసరమని పేర్కొన్నారు. బరువు తగ్గడం, జుట్టు, చర్మ సమస్యలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆధునిక చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. కలర్స్ సంస్థ సేవలు ఇప్పటికే అనేక మందిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాయని తెలిపారు.కలర్స్ హెల్త్కేర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట శివాజీ కూన మాట్లాడుతూ, గాజువాకలో బ్రాంచ్ ప్రారంభించడం తమకు ఆనందంగా ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సేవలను అప్డేట్ చేస్తూ 'కలర్స్ 2.0' రూపంలో అత్యాధునిక సాంకేతికతను ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. యూఎస్ ఎఫ్డీఏ ఆమోదం పొందిన టెక్నాలజీతో అధిక బరువు, హెయిర్, స్కిన్ సమస్యలకు అంతర్జాతీయ స్థాయి చికిత్సలను అందిస్తున్నామని వివరించారు.మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ, గాజువాక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సెంటర్ను ఏర్పాటు చేశామని తెలిపారు. రెండు దశాబ్దాలకు పైగా అనుభవంతో నమ్మకాన్ని సంపాదించిన కలర్స్, ఇప్పుడు మరింత ఆధునిక సేవలను అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆరోగ్యంగా, అందంగా ఉండాలనుకునే ప్రతి ఒక్కరికీ తమ సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఆపరేషన్స్ డైరెక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ, కలర్స్ను ఉత్తమ వెల్నెస్ క్లినిక్గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. బరువు తగ్గడం, ఆరోగ్య సంరక్షణ, అందం పరిరక్షణలో ప్రత్యేక సేవలను అందిస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా 51 మంది డెర్మటాలజిస్టులతో సేవలు అందిస్తున్న ఏకైక వెల్నెస్ సంస్థగా కలర్స్ ప్రత్యేకత సాధించిందని అన్నారు. 5ఎం మీడియా జైదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలి

**● నష్టపోయిన ప్రతి రైతుకు అండగా ఉండటం ● ఉనికి కోసం ప్రతిపక్షం పాట్లు ● కూటమి నేతలు ● వ్యవసాయ అధికారులతో కలిసి పంటలను పరిశీలన**



**ఇబ్రహీంపట్నం, మార్చి 20(వార్తా ప్రభ ప్రతినిధి):**రైతులందరూ ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని, అకాల వర్షాలకు నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం ఇచ్చారు కూటమి నేతలు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, మరియు జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్-చార్జ్ అక్కల గాంధీ లు శుక్రవారం మండల పరిధిలోని కొటికలపూడిలో ఈదురుగాలులు, అకాల వర్షం వల్ల నష్టపోయిన మొక్కజొన్న పంటను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి కూటమి నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు తెలిపారు: కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రైతుకి పెట్టుబడి సాయం కింద ప్రతి ఏటా రూ.20,000 అందిస్తుందని. గతంలో రైతులు ధాన్యాన్ని మిల్లులకు తరలించి, మిల్లర్లు, అధికారులు, నాయకుల చుట్టూ డబ్బులు కోసం నెలల తరబడి తిరిగేవారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తోందని పేర్కొన్నారు.రైతు పక్షపాతి అని చెప్పడానికి ఇదే నిదర్శనం అని చెప్పారు. అలాగే ప్రభుత్వం సబ్సిడీ పై ఆధునిక యంత్రాలను అందిస్తుందని, ఏఐ టెక్నాలజీ సహాయంతో ఏ పంటకు డిమాండ్ ఉంటే ఆ పంటను సాగు చేయించగలిగే విధంగా ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు.అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అధికారుల ద్వారా ఎన్యుమరేషన్ చేయించి పరిహారం చెల్లించడానికి ఏర్పాట్లు చేస్తోందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పేదర్ల రవి, కొటికలపూడి గ్రామ పార్టీ అధ్యక్షుడు అర్జా సుధాకర్, మాజీ సర్పంచ్ మల్నీడి రామారావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పాగి చిన వెంకటేశ్వరరావు, యెడ్లూరి పూర్ణచంద్రరావు, కొండపల్లి మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు మహబూబ్ సుభాని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ కుమారి, మండల వ్యవసాయ శాఖ అధికారి వై.రజిని తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి.

**అభిమానుల డిమాండ్**



**పెనుగంచిప్రోలు, మార్చి 20( వార్త ప్రభ )** విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, తెలుగు ప్రజల సినీ అభిమాన ఆరాధ్య దైవం, పద్మశ్రీ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వాలని కోరుతూ 41 రోజుల మాలాధరణ దీక్షతో సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన పి ఎల్ నరసింహ చేపట్టిన పాదయాత్ర 34వ రోజు పెనుగంచిప్రోలు గ్రామానికి చేరుకుంది. ఉమ్మడి కృష్ణాజిల్లాలోనీ నిమ్మకూరు నుండి ప్రారంభమైన ఈ పాదయాత్ర పెనుగంచిప్రోలు గ్రామానికి చేరుకోగానే మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, రాష్ట్ర ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు వడిథల్లీ సాంబశివరావు, విజయవాడ పార్లమెంటరీ అధికార ప్రతినిధి నల్లమోలు రాంప్రసాద్, దేవస్థానం మాజీ చైర్మన్ కాకాని శ్రీనివాసరావు,మాజీ జడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి, శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ చుంచు రమేష్ బాబు,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ తాజా మాజీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ కుమార్ , నల్లపునేని కొండ,మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాడపునేని సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు, గుగులోతు రమేష్, ఎస్సీ సెల్ నాయకులు ముండ్లపాటి రాము , కంభం చిరంజీవి,దేవర శెట్టి రాంబాబు, ముసిబోయి న కృష్ణ కంచె పోగు, రవి..లు స్వాగతం పలికి వారి పాదయాత్రకు మద్దతు తెలుపుతూ స్థానిక తాసిల్దార్ కార్యాలయం లో వినతి పత్రాలు సమర్పించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తాతయ్య



**పెనుగంచిప్రోలు, మార్చి 20( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం, అనిగండ్లపాడు గ్రామంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఇఫ్తార్ విందులో శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పొందూరు సుధాకర్ సుమారు 600 మంది ముస్లిం సోదర, సోదరీమణి ల కోసం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముస్లిం మత గురువులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, ఉపవాస దీక్షను విరమిస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం శాంతి, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు.అలాగే అన్ని మతాల ప్రజలు సౌహార్దంతో జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, సొసైటీ అధ్యక్షులు అత్తులూరి అచ్యుత రావు , గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వల్లం కొండ నరసింహారావు, మాజీ అధ్యక్షులు తోటేం ముడి మురళి,ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ సొందుమియా, మొగల్ మస్తాన్, షేక్ బాజీ,మంజుల మరియు ముస్లిం యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగానమ్మ అమ్మవారిని దర్శించిన కనపర్తి



**కోడూరు, మార్చి 20 (వార్తా ప్రభ)** :కోడూరు శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర నేపథ్యంలో శుక్రవారం అవనిగడ్డ నియోజకవర్గ టిడిపి పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ ధర్మకర్త కోట యుగంధర రావు దుశ్శాలువతో శ్రీనివాసరావును సత్కరించి అమ్మవారిని ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెటింగ్ యాడ్ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, చల్లపల్లి మండల టిడిపి అధ్యక్షులు మొర్ల రాంబాబు స్థానిక టిడిపి నేతలు పాల్గొన్నారు.

## కోడూరు మండల వైసీపీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు**



**కోడూరు, మార్చి 20 (వార్తా ప్రభ)** :కోడూరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మజ్జిగ పంపిణీ చేశారు.కోడూరు గ్రామంలో కొలువైయున్న గంగానమ్మ తల్లి 51 వ వార్షిక జాతర మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా స్థానిక రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గరలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని అవనిగడ్డ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ప్రారంభించారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గంగానమ్మ తల్లి అమ్మవారిని సింహాద్రి రమేష్ బాబు దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త కోట యుగంధర్ రావు రమేష్ బాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోడూరు జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ వైసీపీ మండల కన్వీనర్ పరిశే మాధవరావు ఎంపీటీసీ బడే గంగాధర్ రావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న ప్రసాద్ వైసీపీ మండల ఉపాధ్యక్షులు బండే నాగరాజు,యువ నాయకులు మలే నరేష్, పోతన పవన్ కళ్యాణ్, కోడూరు మండల వ్యవసాయ మాజీ సలహా మండలి చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం, కోట పద్మావతి వరప్రసాద్,యార్లగడ్డ ఓంకార్,షబు, అమ్మి శెట్టి శివ,తదితరులు పాల్గొన్నారు.

# అక్షర సేద్యానికి భారీ నిధులు!!

● రంగానికి రూ. 26,674 కోట్లు ● చదువుల తల్లికి బంగారు హారం ● తెలంగాణ బడ్జెట్‌లో విద్యకే అగ్రపీఠం ● అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రభుత్వ విద్యకు కొత్త రూపు ● ఇంటర్ విద్యార్థులకు భోజనం.. బడి పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్

**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 20 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వం 2026-27 వార్షిక బడ్జెట్‌లో విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భారీ కేటాయింపులు చేశారు.విద్యారంగం బడ్జెట్ కేటాయింపులు 2026-27రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది విద్యాశాఖకు మొత్తంగా రూ. 26,674 కోట్లు కేటాయించింది. ఇది గత బడ్జెట్‌తో పోలిస్తే గణనీయమైన పెరుగుదల.




**కీలక ప్రకటనలు ఽ నూతన పథకాలు** 1. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంఇప్పటివరకు కేవలం పాఠశాల విద్యార్థులకే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం ఈ ఏడాది నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా విస్తరించింది. దీని కోసం రూ. 100 కోట్లు కేటాయించారు.

**2. నూతన బ్రేక్‌ఫాస్ట్ పథకం** 2026-27 విద్యా సంవత్సరం నుండి ప్రీ-ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నూతన బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించనున్నారు.

మెనూ: వారానికి మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ అందిస్తారు.

దీని కోసం బడ్జెట్‌లో రూ. 800 కోట్లు కేటాయించారు.

**3. యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్** ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రాజెక్టును చేపట్టింది. ప్రతి నియోజకవర్గంలో అధునాతన వసతులతో కూడిన పాఠశాలల నిర్మాణం కోసం రూ. 5,000 కోట్లు కేటాయించారు.

**4. ఉపాధి వైపు అడుగులు ( ఏటిసి శిక్షణ)** రాష్ట్రంలోని 118 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో శిక్షణ పొందుతున్న ట్రైనీలకు నెలకు రూ. 2,000 స్కాలర్‌షిప్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాంకేతిక విద్యను ప్రోత్సహించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే దీని లక్ష్యం.

**యూనివర్సిటీల బలోపేతం** చారిత్రక ఉస్మానియా యూనివర్సిటీ మౌలిక సదుపాయాల మెరుగుదల మరియు పరిశోధనల కోసం రూ. 1,000 కోట్లు కేటాయించడం విశేషం. అలాగే మహిళా సాధికారతలో భాగంగా వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయానికి రూ. 400 కోట్లు కేటాయించారు. కేవలం అక్షరాస్యత పెంచడమే కాకుండా, విద్యార్థుల ఆరోగ్యం (బ్రేక్‌ఫాస్ట్, డైట్ ఛార్జీలు) మరియు ఉపాధి నైపుణ్యాల (రాజీవ్ యువ వికాసం)పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమవుతోంది. ఇంతటి భారీ స్థాయిలో విద్యారంగానికి బడ్జెట్ కేటాయించడం పట్ల వివిధ వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతున్నది.

## ప్రజావ్యతిరేక బడ్జెట్లకు వ్యతిరేకంగా బలమైన ప్రజా

# ఉద్యమ నిర్మాణానికి పూనుకోవాలి

**సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి.**



**జవహర్ నగర్, మార్చి 20:(వార్తా ప్రభ)**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం శుక్రవారం రోజు డిప్యూటీ సిఎం చేత ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ ప్రజలను మోసగించే, ప్రజా వ్యతిరేకమైన బడ్జెట్ అని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి స్పష్టం చేశారు. గత 2025-26 బడ్జెట్ లో వివిధ రంగాలకు కేటాయించిన నిదులనే సక్రమంగా ఖర్చు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు 3 లక్షల 24 వేల 234 కోట్ల రూపాయాలతో తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి పేరిట ప్రవేశపెట్టిన గొప్ప బడ్జెట్ అని గొప్పలు చేప్పుకొంటున్న ప్రభుత్వ పెద్దల మాటలు పచ్చి భూటకం అని మండిపడ్డారు. ఆదాయానికి, వ్యయానికి మద్య పెద్ద అంకెల గారడీలతో మాయ చేశారని అన్నారు. సామాన్య ప్రజలకు అర్థంకాని విధంగా అన్నివర్గాల ప్రజలు మెచ్చే బడ్జెట్ గా కనపడు తున్నప్పటికి బడాబాబుల ప్రయోజనాలకే బడ్జెట్ లో పెద్దపీట వేశారని అన్నారు. మేడారం జాతరను జరపడం, గద్దర్ పేరిట ఆవార్డులు ఇవ్వడాన్ని కూడ గొప్ప కార్యక్రమాలుగా చెప్పుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని ఎత్తిచూపారు. ఖమ్మం వెలుగుమట్లలో పేద, మధ్యతరగతి ప్రజలు భూదాన్ భూమిలో గత 8 సంవత్సరాలుగా తమ నివాసాలుగా నిర్మించుకున్న ఇండ్లను బుల్ డోజర్లతో కూల్చివేయడం, మూసి ప్రక్షాళన పేరుతో అక్కడి ప్రజలను వారి నివాసాల నుండి వేలాది కుటుంబాలను బలవంతంగా వెళ్ళగొట్టి, నిర్వాసితులుగా మార్చడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. గత రెండున్నర సంవత్సరాల కాలంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర వహించిన ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల అమలు ఊసేలేదు. చట్టబద్ధమైన సంక్షమ బోర్డు ప్రకటన ఉత్తుత్తి ప్రకటనగా మార్చి, ఉద్యమ సంస్థలను, అమరుల కుటుంబాలను దగా చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, గత కేసీఆర్ ప్రభుత్వం కన్న కాంగ్రెస్ ప్రభుత్వమే దారుణంగా వంచించింది పేర్కొన్నారు వికలాంగులు, వృద్దులు, మహిళలకు మొండి చెయ్యిని చూపించడమే గాక, ఆరు గ్యారంటి అమలులో పూర్తిగా వెనుకబడి పోయిందని ఎత్తిచూపారు. అప్పులతో రాష్ట్రాన్ని దివాళాతీయించి, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపని బడ్జెట్ వలన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. రాబోయే సంవత్సరంలో ప్రభుత్వం, తీవ్ర ఆర్థిక, రాజకీయ సంక్షోభానికి గురై, అర్థకాలి, పస్తులు, నిరుద్యోగం, డిజీల్, పెట్రోల్, నిత్యవసర ధరలు లాంటి సమస్యలతో ప్రజలు అప్పులకు, వలసలకు కారణమై, ఆత్మహత్యలకు గురై ప్రమాదం ఉందని షేక్ షావలి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఇలాంటి అప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక బడ్జెట్లకు వ్యతిరేకంగా బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణానికి పూనుకోవాలని షేక్ షావలి సందర్భంగా పిలుపునిచ్చారు.

# ప్రజల ఆరోగ్యాలను కాపాడండి

**సీ.పి.యం. పార్టీ గురవయ్య**



**.పెనుగంచిప్రోలు, మార్చి 20( వార్త ప్రభ )** మీడియా తో తమ ప్రాంత సమస్యలపై గోడు వెళ్ళబుచ్చుకున్న అనిగండ్లపాడు ఎస్సీ కాలనీవాసులు మరియు సీ.పి.యం. పార్టీ కార్యదర్శి గురవయ్య లు. పెనుగంచిప్రోలు మండలంలోని, అనిగండ్లపాడు గ్రామ ఎస్సీ కాలనీలో ఉన్న స్థానిక ప్రజలు తమ ప్రాంతంలో ఉన్నటువంటి సమస్యలను ఎవ్వరు పట్టించుకోవడం లేదని, దీనివల్ల తాము తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని శుక్రవారం మీడియా ముందు తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు.ఈ సందర్భంగా గురవయ్య, దళిత వాడ ప్రజలు మాట్లాడుతూ 1 వ సమస్య అని, రోడ్డు కు ఇరువైపులా వేసిన చెత్తను తక్షణమే తొలగించి, డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలి, అలాగే తమ ప్రాంతంలో ఉన్న పిల్లకాలవ శుభ్రం చేయు నిమిత్తము కాలవలో ఉన్న చెత్తను రెండు నెలల క్రితం కాలువకు ఇరువైపులా వేయడం జరిగిందని, ఆనాటి నుంచి నేటి వరకు అది అక్కడి నుంచి తీయడం జరగలేదని, కాలువకు ఇరువైపులా చెత్తను వేయడం వల్ల ఆ చెత్త కుప్పలు మురిగి పోయి దాని వల్ల భయంకరమైన దుర్వాసన, విపరీతమైన దోమలు రాత్రివేళ్ళల్లో చుట్టుప్రక్కల ప్రజలను తీవ్ర ఇబ్బంది గురి చేయడమే కాక తమ ప్రాంత పిల్లలు తరుచుగా డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాల భారిన పడుతున్నారని, చెత్త రోడ్డుకి ఇరువైపులా వేసి నెలలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం బాధాకరమని తక్షణమే అక్కడి నుంచి మురిగిపోయిన తరలించి, డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసి తమ ప్రాంత ప్రజల, పిల్లల ఆరోగ్యాలు కాపాడాలని వేడుకుంటూ ఆవేదన వ్యక్తం చేసారు.2 వ సమస్య : కాల్వ ఇరువైపులా సైడ్ వాల్స్,ఇరుప్రక్కల ప్రయాణాలకు ఇబ్బందిగా ఉన్న మట్టి రోడ్లపై సిమెంట్ రోడ్డు నిర్మించండినీ, అలాగే కాల్వ ఇరువైపులా ప్రాంత ప్రజలకు ఇబ్బంది లేకుండా సైడ్ వాల్స్ ఏర్పాటు చేయాలని, ఇరుపక్కల ఉన్న మట్టి రోడ్లు అద్వానంగా స్థానిక ప్రజలు నడవడానికి కూడా అనుకూలంగా ఉన్నాయని, ఇక వర్షం కురిస్తే తమ బాధలు వర్ణనాతీతమని తప్పకుండ సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.3వ సమస్య : అక్కడక్కడా కాల్వపై కల్వర్ట్ లు ఏర్పాటు చేసి ప్రమాదాల నుండి కాపాడండిఅంతేకాక కాలవకు ఇరువైపులా ఒకటి రెండు చోట్ల మాత్రమే కల్వర్టుండటం మూలంగా, సుమారు ఆ ప్రాంతంలో ఉన్న 50 మందికి పైగా ఉన్న తమ పిల్లలు స్కూలుకు వెళ్లాలంటే తాటిమొద్దులు మీద, సిమెంటు స్తంభాల మీద నడిచి వెళ్ళటం జరుగుతుందని, త ద్వారా పిల్లలు కాలువలో పడి ప్రమాదానికి గురయ్యారని, వృద్దులు అవతలి నుండి ఇవతల ప్రాంతానికి రావాలంటే చాలా దూరం నడవలసి వస్తుందని తప్పక కల్వర్టుల నిర్మించి ప్రమాదాల బారి నుంచి ప్రజలను,దళిత పిల్లలను కాపాడాలని పెనుగంచిప్రోలు మండల సీపియం కార్యదర్శి గురవయ్య కోరారు.

# నీరు ప్రవహించే చోట సమానత్వం వికసిస్తుంది

**ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తాడిబోయిన వీరస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ జల దినోత్సవం**



**శేరిలింగంపల్లి,మార్చి 20 (వార్తాప్రభ):** హాఫీజ్‌పేటలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జలమండలి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముద్రించిన గోడపత్రికను హైదరాబాదు మహానగర జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి,చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి,15వ డివిజన్ జనరల్ మేనేజర్ రమావత్ కృష్ణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి మార్చి 22న ప్రపంచ జల దినోత్సవంగా ప్రకటించి ప్రతి సంవత్సరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు.ఈ ఏడాది నినాదం "నీరు ప్రహించే చోట -- సమానత్వం వికసిస్తుంది" అని పేర్కొన్నారు.భూతాపం పెరుగుదల, గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారం, అడవుల నరికివేత, ప్లాస్టిక్ వినియోగం పెరగడం వంటి కారణాలతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని చెప్పారు.భూగర్భ జలాలు కలుషితమవడంతో పాటు సముద్ర మట్టం పెరుగుదల, వరదలు,కరువులు వంటి సమస్యలు అధికమవుతున్నాయని వివరించారు.భూమిపై ఉన్న నీటిలో 97 శాతం ఉప్పునీరు కాగా,కేవలం 3 శాతం మాత్రమే త్రాగునీరు అందుబాటులో ఉందని తెలిపారు.అందులో కూడా నదులు, చెరువులు,భూగర్భ జలాల ద్వారా లభించే నీరు పరిమితంగానే ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా నీటి కొరత తీవ్రంగా మారుతోందన్నారు.ప్రస్తుతం 80 దేశాలు త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నాయని చెప్పారు.పరిశుభ్రమైన త్రాగునీరు లభించక ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది మరణిస్తున్నారని, ముఖ్యంగా చిన్నపిల్లలు అతిసార వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు.నీటి విలువను గుర్తించి దానిని సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు.భవిష్యత్తులో నీటి కొరత మరింత తీవ్రమయ్యే అవకాశాలు ఉన్నందున నీటిని పొదుపుగా వినియోగించడం, వాడిన నీటిని పునర్వినియోగం చేయడం, భూగర్భ జలాల పెంపుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం,చెట్లను విస్తృతంగా నాటడం అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మారబోయిన సదానంద్ యాదవ్, అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ,జి.వి.రావు, శివరామరెడ్డి, జనార్ధన్,ఉమా చంద్రశేఖర్,పాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో వేగంగా దూసుకు వెళ్తున్న మల్లేష్ యాదవ్ ప్యానెల్ సభ్యులు



**కూకట్ పల్లి,మార్చ్20(వార్తాప్రభ):**అల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ డివిజన్ హనుమాన్ నగర్‌లో వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 22-03-2026, ఆదివారం జరగనున్నాయి.ఈ ఎన్నికల నేపథ్యంలో మల్లేష్ యాదవ్ ప్యానెల్ సభ్యులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ ప్యానెల్ సభ్యులు ప్రజలను కలిసి తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.మల్లేష్ యాదవ్ (తలుపులు గుర్తు), వెంకటేష్ (టీవీ గుర్తు), వీరేష్ (నిచ్చెన గుర్తు)లకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, హనుమాన్ నగర్ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బస్తిలో డ్రైనేజ్, స్ట్రీట్ లైట్స్, తాగునీటి సమస్యలు వంటి ప్రాధాన్య సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. స్థానిక ప్రజలు ఎదుర్కొనే ఎలాంటి సమస్యలనైనా తమ ప్యానెల్ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ ఎన్నికల్లో ప్రజలు తమ అమూల్యమైన ఓటుతో మద్దతు తెలపాలని ప్యానెల్ సభ్యులు కోరారు.

ఇంద్రకీలాద్రిపై వైభవంగా వసంత నవరాత్రులు:

## కనకాంబరాలు, గులాబిలతో జగన్మాతకు ప్రత్యేక పుష్పార్చన





**విజయవాడ పశ్చిమ మార్చి 20, (వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శ్రీ పరాభవ నామ సంవత్సర వసంత నవరాత్రు ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శుక్రవారం పూజా మండపంలో జగన్మాతకు విశేష పుష్పార్చన నిర్వహించారు.

**నేత్రపర్వంగా పుష్పార్చన:** శాస్త్రోక్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మవారిని కనకాంబరములు మరియు గులాబీ పూలతో అత్యంత సుందరంగా అలంకరించి అర్చించారు. రంగురంగుల పుష్పాల సుగంధాల మధ్య జరిగిన ఈ పుష్పార్చన సేవను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని తన్మయత్వం చెందారు.ఈ విశేష పూజా కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ఐపీఎస్ పతులు అమ్మవారికి పుష్పాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.

**పాలనాపరమైన బాధ్యతలు:** ఇదే రోజున డా. జి. లక్ష్మీశ విజయవాడ నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా కూడా బాధ్యతలు స్వీకరించారు. ఒక పక్క నూతన బాధ్యతలు చేపట్టడం, మరోపక్క అమ్మవారి సేవలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తృ మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వంట గ్యాస్ సమస్య ఉన్న, అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహిస్తున్న మహిళా మణులు.



**విజయవాడ, మార్చి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సెంట్రల్ నియోజకవర్గం, 58వ డివిజన్, కృష్ణ హోటల్ సెంటర్ లో డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగినది. మనకి ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఒక మంచి కార్యక్రమం అనుకున్న తర్వాత దానిని ఆపకుండా చేయడంలో డొక్కా సీతమ్మ కమిటీ మెంబర్స్ ముందుంటారని ఇప్పుడున్న గ్యాస్ కొరత వలన అన్నదాన కార్యక్రమం కట్టెల పొయ్యి మీద అయినా సరే చేద్దామని ముందుకు వచ్చారు. తనకు సహకరించిన తమ కమిటీ మెంబర్స్ అధ్యక్షురాలు సంసాని విజయలక్ష్మి కి, ఉపాధ్యక్షులు గుబ్బల జ్యోతిశ్వరి కి, దాసరి ప్రశాంతి కి, యర్రోజ్ అభిలాష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా ఈ అన్నదానాన్ని కార్యక్రమము ఇలాగే నిర్విఘ్నంగా సాగాలని కూటమి ప్రభుత్వం తనకు అండగా ఉండాలని కోరుకుంటున్నా అని డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు అవుటుపల్లి విజయ కుమారి తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యం.

**నూతన సిఐని మర్యాద పూర్వకంగా కలిసిన భవన నిర్మాణ కార్మిక సంఘం.**



**జవహర్ నగర్, మార్చి 20: (వార్తా ప్రభ)**శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని, నేరాల అదుపులో ఆధునిక సాంకేతికను ఉపయోగించి నేరస్తులను కటకటాల్లోకి నెడుతామని జవహర్ నగర్ ఎస్హెచ్వో ఎస్. సైదులు తెలిపారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు శుక్రవారం జవహర్ నగర్ నూతన ఇన్స్పెక్టర్గా సైదులు పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా ఇన్స్పెక్టర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ సంఘ నాయకులతో ఇన్స్పెక్టర్ సైదులు మాట్లాడుతూ జవహర్ నగర్ లో పేద మధ్య తరగతి జనాభా ఎక్కువగా ఉందని ప్రజల సంక్షేమం కోసం శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. నేరాల అదుపులో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు చెన్నాపురం యాదయ్య, గౌరవ అధ్యక్షులు కొయ్యాడ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్, మరాటి బాబు, చెన్నారెడ్డి, వై. మల్లేష్, రమణారెడ్డి, ఐలయ్య, రాములు, రవి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన గంగానమ్మ జాతర



**కోడూరు మార్చి 20 (వార్తా ప్రభ) :**కోడూరు గ్రామంలో కొలువుతీరిన శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవం శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది.అమ్మవారిని దర్శించి తమ మొక్కుబడులను చెల్లించుకునేందుకు వేకువ జామునంచే ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు.తమ యొక్క పశువులను,వాహనాలను ఆలయం చుట్టూ తిప్పి, సద్ది నైవేద్యాలు సమర్పిస్తున్నారు. డప్పుల వాయిద్యాలు నడుమ సందడి చేస్తూ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించి పూజలు నిర్వహిస్తున్నారు. ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త కోట యుగంధర రావు పర్యవేక్షించారు.

# అవినీతికి జోగి బ్రాండ్ అంబాసిడర్

**ఎంపీ ఎమ్మెల్యేలను విమర్శించే స్థాయి జోగి రమేష్ కు లేదు**

**జంపాల సీతారామయ్య**



**ఇబ్రహీంపట్నం, మార్చి 20(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎంపీ కేశినేని శివనాథ్?? (చిన్ని), ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురించి మాట్లాడే అర్హత మాజీ మంత్రి జోగి రమేష్ కు లేదని.గత ప్రభుత్వంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు రాష్ట్ర ప్రజలకు తెలిసిందే. ఇప్పుడు రైతులపై విమర్శలు చేయడం, అవినీతి విషయాలను మాత్రమే చెప్పడం జరిగింది. 2.85 లక్షల మెజారిటీతో గెలిచిన ఎంపీ కేశినేని చిన్ని, మైలవరం నియోజకవర్గంలో రాయనపాడు రైల్వేస్టేషన్ అభివృద్ధి చేశారని, కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు చేశారని చెప్పారు.కొండపల్లి -- ఈలప్రోలు మార్గంలో అండర్ బ్రిడ్జ్, మచిలీపట్నం వరకు 65వ నంబర్ జాతీయ రహదారి, కొండపల్లి నుంచి విజయవాడ వరకు రైలు మార్గంలో డ్రెయినేజీ, హైవే వద్ద సర్వీస్ రోడ్లు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు.జోగి రమేష్‌కు అభివృద్ధి అంటే తెలియదు, అవినీతి మాత్రమే తెలుసు, ఆయన అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ అని విమర్శించారు. పెడన నియోజకవర్గంలో రైతుల భూములను కొట్టేయడం, ఉద్యోగాలు, బదిలీలు ఇచ్చే బరుకు డబ్బుల వసూలు వంటి విషయాలు వెలుగులోకి వస్తున్నాయని జంపాల సీతారామయ్య అన్నారు.ఒకసారి రాజశేఖర్ రెడ్డి గాలిలో, రెండోసారి జగన్మోహన్ రెడ్డి గాలిలో జోగి ఎమ్మెల్యేగా గెలిచాడు, కానీ ఆయన వీరుడేమీ కాదు. గ్రామ స్థాయిలోనే ఆయన స్థానం ఉందని పేర్కొన్నారు. అవినీతికి పాల్పడిన జోగి గత ఎన్నికల్లో పెడనలో పోటీ చేయలేక పెనమలూరు పారిపోయారని పేర్కొన్నారు.జంపాల సీతారామయ్య సవాల్ విసరారు.జోగికి దమ్ము ఉంటే, వచ్చే ఎన్నికల్లో పెడన నుంచి మళ్లీ పోటీ చేయాలి. పెడన నియోజకవర్గంలో జోగి అభివృద్ధి, అవినీతిపై బహిరంగ చర్చకు టీడీపీ సిద్ధంగా ఉంది. జోగి సిద్ధమేనా? అని ప్రశ్నించారు.

# ఫుట్‌పాత్‌ల ఆక్రమణదారులకు మున్సిపల్ అధికారుల అల్టిమేటం

**ఖాళీ చేయకుంటే సామాగ్రి జప్తు!**

**గాజులరామారం సర్కిల్‌లో పాదచారుల ఇబ్బందులపై ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ సీరియస్.**

**ఆడియో రికార్డింగ్‌ల ద్వారా దుకాణదారులకు ముందస్తు హెచ్చరికలు.**

**ట్రాఫిక్ పోలీసుల సహకారంతో ఆక్రమణల తొలగింపునకు స్పెషల్ డ్రైవ్.**



**గాజులరామారం, మార్చి 20, (వార్తాప్రభ) :** గాజులరామారం సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులు, పాదచారుల దారుల పై దుకాణదారులు జరిపిన ఆక్రమణలను తక్షణమే తొలగించాలని మున్సిపల్ అధికారులు కఠిన ఆదేశాలు జారీ చేశారు. పాదచారులు నడిచే దారులను ఆక్రమించి సామాగ్రిని ఉంచడం వల్ల సామాన్యులు ప్రాణాపాయ స్థితిలో రోడ్లపై నడవాల్సి వస్తోందని, దీనివల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు గుర్తించారు.

**ఆడియో హెచ్చరికల ద్వారా అవగాహన** ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ ఆదేశాల మేరకు, సర్కిల్ పరిధిలోని వ్యాపార సముదాయాల వద్ద ఆడియో రికార్డింగ్‌ల ద్వారా అధికారులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఫుట్‌పాత్‌లను, రహదారి మార్జిన్లను ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని కోరుతున్నారు. వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు, పాదచారులకు స్వేచ్ఛా మార్గాన్ని కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

**బలవంతపు స్వాధీనానికి సిద్ధం** అధికారుల సూచనలను ఖాతరు చేయకుండా ఆక్రమణలను కొనసాగించే దుకాణదారుల పట్ల కఠినంగా వ్యవహరించనున్నట్లు మున్సిపల్ యంత్రాంగం హెచ్చరించింది. అక్రమంగా రోడ్లపై ఉంచిన వస్తువులను ట్రాఫిక్ పోలీసుల సహకారంతో బలవంతంగా స్వాధీనం చేసుకుంటామని అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో వ్యాపారులందరూ మున్సిపల్ అధికారులకు సహకరించి, నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

## గూడూరు లో కాగిత వెంకటరావు జయంతి వేడుకలు



**పెడన,మార్చి 20 (వార్తాప్రభ) :** ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ టిటిడి మాజీ చైర్మన్ కాగిత వెంకట్రావు 74వ జయంతి సందర్భంగా గూడూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మండల పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు జరిగాయి.ఆయన చిత్రపటానికి పలువురు టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపి నాగబాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో లజ్జ బండ కాలువ త్రవ్వించి గూడూరు పెడన మండలాల రైతులకు ఎంతో మేలు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అన్నం హరి రామకృష్ణ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్ కూనప రెడ్డి పెద్దిరాజులు సమ్మెట రాఘవ ప్రసాద్ కాట్రగడ్డ రత్నబాబు పుప్పాల సురేష్, కాట్రగడ్డ సత్యనారాయణ సర్పంచ్ గోవాడ ప్రేమ్ కుమార్ అట్లూరి శ్రీను తోట విష్ణు గోపిశెట్టి శ్రీనివాస్ బొర్రా శ్రీను ఎజ్జు శివాజీ, శ్రీనివాసరావు బేతాళ స్వామి హరి పోలగాని గోపాలరావు డొక్కు బాబురావు జొన్నలగడ్డ రమేష్ పవన్ కళ్యాణ్ వక్కల గడ్డ వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో సాంబశివరావు



**పెడన,మార్చి 20 (వార్తాప్రభ) :** పెడన మున్సిపల్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్‌గా మచిలీపట్నం ఆర్ డి వో కె.సాంబ శివ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా పెడన మున్సిపల్ కమిషనర్ డి కొండయ్య శాలువాతో సత్కరించి పుష్పగుచ్చంతో అధికారులు వారికి స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్పెషల్ ఆఫీసర్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.

## బీసీ నేత గూడవల్లి ఆధ్వర్యంలో కాగిత జయంతి వేడుకలు



**పెడన,మార్చి 20 (వార్తాప్రభ) :** ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ పెడన నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు స్వర్గీయ కాగిత వెంకట్రావు 74వ జయంతిని పెడన పట్టణంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షుడు గూడవల్లి కృష్ణార్జునరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత బీసీ నాయకులు అందరూ కాగిత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గూడవల్లి మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి బడుగు బలహీన వర్గాల నాయకుడు కాగిత వెంకట్రావని ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు గూడవల్లి కృష్ణార్జునరావు పెడన నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు వీరంకి శ్రీనివాసరావు రాష్ట్ర ఉపాధ్యక్షులుపామర్తి వెంకటేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శి కాలేపు. సూరిబాబు ఇనుమర్తి శ్రీనివాసరావు, కటకం సుబ్బారావు టౌన్ ఉపాధ్యక్షులు జోగి రమేష్ బళ్ల.సాంబశివరావు పిచ్చిక ప్రసాద్ చెన్నూరు శేఖర్ బత్తుల రమేష్ బాబు మట్టా వెంకటేశ్వరరావు వేముల వెంకట ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు బడుగు ఉమాదేవి తదితరులు పాల్గొని కాగిత వెంకట్రావుకి ఘన నివాళులర్పించారు.

## ప్రజాసమస్యలు వెలుగులోకి తేవాలి

- పాత్రికేయుల ఆత్మీయ సమావేశంలో జిల్లా
- భాజపా పూర్వ అధ్యక్షులు రామ్ కుమార్



**రౌతులపూడి,మార్చి 20 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యలు వెలుగులోకి తెచ్చేందుకు ప్రతి పాత్రికేయుడు పని చేయాలని భాజపా పూర్వ చిలుకూరి అధ్యక్షుడు రామ్ కుమార్ అన్నారు. రౌతులపూడి మండలం బలరామపురం గ్రామంలో భాజపా జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలో గల మీడియా మిత్రులకు ఉగాది రోజున ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా పాత్రికేయుల మిత్రులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రామ్ కుమార్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పదవి లేకున్నా ఆర్ఎస్ఎస్ లో నుంచి వచ్చిన తాను అంకితభావంతో పనిచేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల భాజపా అధ్యక్షులు లవుడు శ్రీను, వెంకటరమణ,చిత్రా పాపారావు, మండల మీడియా మిత్రులు, భాజపా కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అర్తమూరులో ఘనంగా కాగిత వెంకట్రావు జయంతి వేడుకలు

- భావోద్వేగానికి గురైన కృష్ణప్రసాద్

**కృత్తివెన్ను,మార్చి 20 (వార్తాప్రభ) :** నాన్న ఆశీస్సులే నాకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని అర్త మూరు పంచాయితీలో మాజీ చీఫ్ విప్, టిటిడి మాజీ చైర్మన్ కాగిత వెంకట్రావు 74వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ నాయకులు కార్యకర్తలతో కలసి తన తండ్రి వెంకట్రావు చిత్రపటానికి పూల మాలలు వేసి,నివాళులు అర్పించారు.అనంతరం బహిరంగ సభలో కాగిత మాట్లాడుతు భాగోద్వేగం చెందారు. తండ్రి జ్ఞాపకాలను నెమరేసుకుని కన్నీరు పెట్టుకున్నారు.తన తండ్రి స్నేహితులు తనకు ఎంతో నేర్పారని, పేదవారికి ఉపాధి చూపాలని మా తండ్రి నేర్పారన్నారు. ఎమ్మెల్యే కావడం నా కల అని,2014 లో రాజకీయలోకి వచ్చి ఎమ్మెల్యే సీటు కోసం ఆనాటి నుండి కష్టపడ్డానని నాటి నుండి నేటి వరకు నాకు కొండంత అండగా నిలబడిన నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే సీటు రావడానికి తెర ముందు,తెర వెనుక ఎంతో మంది కష్టపడ్డారని,ఎన్నో అవమానాలు ఎన్నో కష్టాలు ఎన్నో బాధలు పడుతు నాకు అండగా నిలిచారన్నారు ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య జిల్లా టిడిపి అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి జిల్లా అధికార ప్రతినిధి కూనసాని చిన్న జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..



## కోడిపందాల శిబిరంపై పోలీసులు దాడి

- ఇద్దరు పందెపు రాయుళ్లు అరెస్ట్
- రూ.19,000 ల నగదు,2 కోడి పుంజులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**మైలవరం,మార్చి 20 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం పరిధిలోని తోలుకోడు గ్రామ శివారులో నిర్వహిస్తున్న కోడిపందాల శిబిరంపై స్థానిక ఎస్ఐ సుధాకర్,ఎస్ ఐ -2 గిరిసాయి,సిబ్బందితో శుక్రవారం దాడి చేశారు.ఈ దాడిలో ఇద్దరు పందెపు రాయుళ్లు ను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.19,000 ల నగదు, 2 కోడి పుంజులను కూడా స్వాధీనం చేసుకున్నామని,మరి కొంత మంది పందెపురాయుళ్లు పారిపోయినట్లు తెలియజేశారు.మండల పరిధిలో ఎక్కడైనా జూదం, కోడిపందాల శిభిరాలు నిర్వహిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని ఎస్సై సుధాకర్ హెచ్చరించారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి

- 8మంది పేకాట రాయుళ్లు అరెస్ట్
- రూ.23,400లు నగదు,6 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసిన పోలీసులు

**మైలవరం,మార్చి 20 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం పరిధిలోని వెల్వడం గ్రామ శివారు ఫారెస్ట్ ఏరియాలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై స్థానిక ఎస్ఐ సుధాకర్,ఎస్ ఐ-2 గిరిసాయి, సిబ్బందితో శుక్రవారం దాడి చేశారు.ఈ దాడిలో 8మంది పేకాటరాయుళ్లు ను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.23,400 ల నగదు, 6 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ ఐ సుధాకర్ తెలియజేశారు.మండల పరిధిలో జూదం, కోడిపందాల శిభిరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## సేవా కార్యక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్ పుట్టగుంట సతీష్ కుమార్

- పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ ద్వారా వినూత్న సేవలు

**హనుమాన్ జంక్షన్, మార్చి 20 (వార్తాప్రభ) :** ప్రతి ఒక్కరికీ భిన్నమైన కోణంలో కనిపించే వ్యక్తి పారిశ్రామికవేత్త ,విశ్వ హిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ, లయన్స్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ పుట్టగుంట సతీష్ కుమార్. తన స్నేహితులకు తెలిసిన వాళ్లకు సమీప బంధువులకు తన దగ్గరికి వచ్చిన వారు ఆపదలో ఉంటే చాలు ఎంతటి సాయమైనా చేయడానికి వెనుకాడరు.విపత్కర కరోనాసమయంలో పుట్టగుంట సతీష్ కుమార్ హెల్త్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అందించి ప్రజలకు అండగా నిలిచారు. వైద్య సిబ్బందికి పారిశుధ్య కార్మికులకు హెల్త్ కిట్లు అందజేసి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించారు.భక్తి పారవశ్యంతో కాలినడకన వెళ్లే భవానీ భక్తులకు,అయ్యప్ప మాలదారులకు అడక్కుండానే అన్నదానం శిబిరం ఏర్పాటు చేసి ఆకలి తీర్చారు.ఉత్తరాంధ్ర ఉభయగోదావరి జిల్లాల నుంచి వచ్చే భవాని భక్తుల్లో పుట్టగుంట సుస్థిరసానాన్ని సంపాదించుకున్నారు. హనుమాన్ జంక్షన్ లోని పురాతన రామాలయం 2017లో లారీ ఢీకొట్టిన ప్రమాదంలో పూర్తిగా ధ్వంసం అయింది. స్థానికులు విజ్ఞప్తి మేరకు హుటాహుటిన పుట్టగుంట ఆ ఆలయాన్ని పున:నిర్మాణం చేశారు. అదే ఆలయం వద్ద తాజాగా భక్తులకు నిలువ నీడ లేక ఇబ్బంది పడుతున్నట్లు ఆలయ పాలక మండలి చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు పుట్టగుంట దృష్టికి తేగా వెంటనే ఆయన స్పందించి ఆలయం ముందరి భాగంలో అధునాతన రేకులతో పందిరి వేయడానికి ముందుకు వచ్చారు. రామాలయంతోపాటు అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద గతంలో ఏర్పాటు చేసిన పందిరి కూడా శిథిలావస్థ కు చేరడంతో



దానిని పునః నిర్మాణం చేయడానికి పుట్టగుంట ముందుకు వచ్చారు.ఈ రెండు ఆలయాల వద్ద పుట్టగుంట షెడ్లు ఇప్పటికే నిర్మాణం చేపట్టారు. అందులోభాగంగా అభయాంజనేయ స్వామి దేవస్థానం ఎదుట షెడ్డు నిర్మాణం గత రెండు రోజుల క్రితం పూర్తి చేశారు. ఇది ఇలా ఉంటే ఏలూరు రోడ్ లోని ఆశాజ్యోతి మానసిక దివ్యాంగ పాఠశాలలో దివ్యాంగులకు అవసరమైన వసతి సౌకర్యాలు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆశాజ్యోతి ఆశ్రమంలో చిన్నారులు వైద్య పరీక్షలు నిర్వహించుకోవడానికి సరైన వసతి లేదని నిర్వాహకులు చెప్పడంతో మెడికల్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి పుట్టగుంట తన దాతృత్వాన్ని చాటారు. 5 లక్షల రూపాయలతో ఈ మెడికల్ సెంటర్ ను నిర్మించనున్నారు. మెడికల్ సెంటర్ నిర్మాణానికి సంబంధించి



పుట్టగుంట భూమి పూజ నిర్వహించారు.గతంలో ఇదే ఆశాజ్యోతి లో అనేక వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసి తనకు తానే సాటి అనిపించుకున్నారు. ఆశాజ్యోతి కి అవసరమైన సహాయ సహకారాలు తనతో పాటు తన మిత్రులు బంధువుల ద్వారా కూడా అందజేసి దివ్యాంగుల పట్ల సామాజిక బాధ్యతను నిర్వహిస్తున్నారు. మల్లె చెట్టుకు ఆకులు దూసి కొమ్మలు కత్తిరిస్తే మళ్లీ సీజన్ కి రెట్టింపు పూలు పూస్తుంది అదే మాదిరిగా పుట్టగుంట తన సంపాదించిన దాంట్లో కొంత తోటి వారికి ఉపయోగపడే విధంగా ఖర్చు పెడుతూ వస్తున్నారు.ఆయన ఆదాయం మల్లి చెట్టు లా రెట్టింపై మరి కొంతమందికి ఉపయోగపడేలాగా ఆశిద్దాం. మానవ సేవే మాధవ సేవ అని నమ్మిన ప్రతి ఒక్కరికి పుట్టగుంట ఆదర్శం కావాలి.

## మూడేళ్లుగా అక్రమ మార్గములలో చేతులు మారుతున్న లక్షలాది రూపాయల నగదు



**విస్సన్నపేట,మార్చి 20 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పలు బ్యాంకులకు అనుసంధానంగా రెడ్డిగూడెం మండల డ్వాక్రా గ్రూపులకు వారధిగా పనిచేస్తున్న వివో ఒకరు రుణాలు పేరున గ్రూపు సభ్యురాళ్లకు సంబంధం లేకుండా లక్షలాది రూపాయలు చేతులు మార్చిన వైనం తెలియ వచ్చింది. మరిన్ని వివరాలలోకి వెళితే డ్వాక్రా గ్రూపు సభ్యుల సంతకాలతో పని లేకుండా తీర్మానాలు చేయకుండా సంబంధిత బ్యాంకుకు ఖాతాదారులు వెళ్లకుండా లక్షలాది రూపాయలు బ్యాంకు నుండి వివిధ ఖాతాలు మారినట్లుగా తెలుస్తోంది. హామీలు పెట్టి బ్యాంకులను మోసం చేసి విదేశాలకు పారిపోయిన వాళ్లు కొందరైతే ఇతర ఆశలను చూపి రుణాల పొంది ఆ సొమ్మును ఇతర బ్యాంకులకు డిపాజిట్లు చేసి తిరిగి రుణాలు పొందినవారు ఇంకొందరు ఉంటే ఎలాంటి హామీ లేకుండా అసలు హామీలతో పని లేకుండా డ్వాక్రా చట్టంలో ఉన్న లోసుగులను అవపోసన పట్టి బ్యాంకులకు ఇచ్చిన గ్రూపు సభ్యుల సంతకాలతో కూడిన పేపర్లు సంఘ సభ్యులకు సంబంధించినవి కావని వారు చెప్పే వరకు తెలియకపోవడం ప్రస్తుతం రుణాలు పొందిన సమయంలో సిసి ఫుటేజ్ లేకపోవడం వెరసి ఇవన్నీ కూడా మిలియన్ డాలర్ల ప్రశ్నలు గా మారడంతో ఎన్టీఆర్ జిల్లా డ్వాక్రా లింకేజుడ్ మేనేజర్ లు రంగంలో దిగటం జరిగింది. గ్రూపుల వారీగా క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుంది. ఇది ఎలా ఉంటే రెడ్డిగూడెం మండలం చెందిన మరో వివో కుటుంబానికి సంబంధించి ముగ్గురు మహిళలకు లావాదేవీలతో ఎలాంటి సంబంధాలు లేకపోయినా లక్ష రూపాయలు,లక్ష 75 వేల రూపాయలు, మరో లక్ష రూపాయల సొమ్ములను వేరువేరుగా జమ చేయడం జరిగిందని అదే రోజున తిరిగి సంబంధిత వివో కు ఆ సొమ్మును బదిలీ చేశామని ఈ విషయాన్ని ఇంక్వైరీ లో చెప్పటంతో వాస్తవ విషయాలను మాకు ఇంతకాలం చెప్పకపోవడం అదే రోజు ఆరోపణలు ఎదుర్కొంటూ స్థానికంగా అందుబాటులో లేని సూత్రధారిగా భావిస్తున్న ఈవో ఖాతాకు డబ్బు జమ చేసిన అది వ్యక్తిగతంగా భావిస్తున్నామని వివో గా ఉద్యోగం చేస్తున్న మహిళవి కనుక సంబంధిత మూడు రకాల పేమెంట్ లను వెలుగు కార్యాలయానికి జమ చేయాలని ఆ వివో కు ఆదేశాలు జారీ చేసినట్టుగా తెలుస్తోంది. ఏది ఏమైనా తప్పు ఎక్కడ జరిగింది అది బ్యాంకా లేక వివోనా వీరి వెనక ఇంకెవరిదైనా అదృశ్య హస్తం ఉన్నదా అనేది దర్యాప్తులో తేలవలసి ఉన్నది.

## అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి లక్ష 16 వేల రూపాయలు విరాళం



**హనుమాన్ జంక్షన్,మార్చి 20 (వార్తాప్రభ) :** బాపులపాడు గ్రామంలో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీ హరిహర సుత శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నిర్మాణమునకు అప్పనవీడు వాస్తవ్యులు నడిమింటి సత్యనారాయణ, శ్రీమతి ధనలక్ష్మి కుమారుడు డాక్టర్ నడిమింటి బలరామకృష్ణ 1,16,000/-రూపాయలు విరాళం గా అందించినారు. వారిని వారి కుటుంబాన్ని శ్రీ హరిహరసుత శ్రీ అయ్యప్ప స్వామి వారు ఎల్లవేళలా రక్షిస్తూ ఉండాలని కోరుకుంటూ ఆలయ కమిటీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## యువతకి ఉగాది కానుకగా జాబు క్యాలెండర్ - ఎమ్మెల్యే బోడె ప్రసాద్



**కంకిపాడు/పెనమలూరు,మార్చి 20 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయుట నిరుద్యోగ యువతికి వరమని శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. తాడిగడప మున్సిపాలిటీ, పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షులు వీరంకి గురుమూర్తి, కూటమి నాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉగాది పండుగ సందర్భంగా నిరుద్యోగ యువతకి కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయటం వరమన్నారు. లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం గతంలో డీఎస్సీ నిర్వహించడం, కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకాలు చేయడం, ఇప్పుడు10,090ఉద్యోగాల జాబ్ కేలండర్ విడుదల చేసి అన్న మాట నిలబెట్టుకున్నారన్నారు 16 లక్షల కోట్ల పెట్టుబడును రాష్ట్రానికి తీసుకువచ్చి రాబోయే ఐదు, ఆరు సంవత్సరాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగుల కలపనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చడమే కాకుండా, రాష్ట్రంలో సంక్షేమాన్ని అభివృద్ధిని కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు హామీలే కాకుండా ఎన్నికల్లో ఇవ్వని దివ్యాంగ శక్తి వంటి అనేక సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలండర్ విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షులు వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు ఇవ్వటం కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేయటం శుభ పరిణామం అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లో డీఎస్సీ లో గాని, పోలీస్ శాఖలో గాని, గ్రూప్ వన్, గ్రూప్ టు, ఎం ఎస్ ఎం ఈ, ఎలక్ట్రానిక్, ఐటి, ఇలా అన్ని రంగాలలో ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల ఉద్యోగ కల్పన చేయటం జరిగిందన్నారు. ఆనాటి వైసిపి ప్రభుత్వం యువతను పెడదారి పట్టించి గంజాయికి మద్యానికి బానిసలు చేసిందన్నారు. ఉపాధి కల్పించే, పరిశ్రమలు వైసిపి ప్రభుత్వం దుర్మార్గపు చర్యలకు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి, ఇటువంటి బెదిరింపు చర్యల వల్ల యువత ఉపాధి కోల్పోయి ఎంత నష్టపోయాము చూసామన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, బిడ్డల భవిష్యత్తుకు ప్రాధాన్యతిస్తూ త్రిశ్యుల వ్యూహంతో పనిచేస్తుంది. ఒక్కసారి ప్రజలు గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి తేడా గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులు విలవిల



**విస్సన్నపేట,మార్చి 20 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో రాకాసి గాలుల వలన కలగర, కొర్ల మండ, నరసాపురం గ్రామాలలో 650 హెక్టార్లు మొక్కజొన్న పంట రైతులు దెబ్బతిన్నట్లు వ్యవసాయ అధికారి టిప్పు సుల్తాన్ తెలియజేశారు. 4950 క్వింటాళ్లు మొక్కజొన్న దిగుబడి వచ్చేదని సుమారు 20 లక్షల రూపాయలు రైతులు నష్టపోయారని ఆయన చెప్పారు. మొక్కజొన్న రైతు కలగర గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ త్వరితగతిన రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నందిగామలో అంతర్జాతీయ స్థాయి కేంద్రీయ విద్యాలయం

-కేంద్రీయ విద్యాలయ తాత్కాలిక భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ,మార్చి 20 (వార్తాప్రభ) :** గత పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం.. పాత పాలిటెక్నిక్ కళాశాల భవనం దుస్థితి అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విమర్శించారు. శుక్రవారం స్థానిక కేంద్రీయ విద్యాలయ దాతకాలిక భవనాన్ని కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే సౌమ్య పరిశీలించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, తరగతుల ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే 1 నుండి 5వ తరగతి వరకు అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతాయని,కేంద్రీయ విద్యాలయ శాశ్వత భవన నిర్మాణం పూర్తయ్యేలోపు విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా కాకూడదనే లక్ష్యంతో, మధిర రోడ్డులోని పాత పాలిటెక్నిక్ కళాశాల భవనంలో తాత్కాలికంగా తరగతులు ప్రారంభించేందుకు ఇప్పటికే అనుమతులు లభించాయన్నారు.భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అక్కడ ఉన్న అధ్వాన్నపు పరిస్థితులను చూసి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.”జాతీయ స్థాయి ప్రమాణాలు కలిగిన కేంద్రీయ విద్యాలయం మన నందిగామకు రావడం మనందరికీ గర్వకారణం. అటువంటి విద్యా సంస్థకు తగిన విధంగా ఈ తాత్కాలిక భవనాన్ని అత్యంత సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలి” అని ఆమె అధికారులను ఆదేశించారు. తక్షణమే భవనానికి మరమ్మతులు చేపట్టి,



రంగులు వేయించి, పారిశుధ్య పనులను పూర్తి చేయాలని నందిగామ ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. “ఎంపీ కేశినేని చిన్ని సహకారంతో, కేంద్ర ప్రభుత్వం నుండి ఇప్పటికే శాశ్వత భవన డి పి ఆర్ కోసం రూ. 20 లక్షల నిధులు సాధించామని, రాఘవాపురంలో శాశ్వత నిర్మాణ పనులు ప్రారంభమై, పూర్తయ్యే లోపు , విద్యార్థుల సౌకర్యార్థం ఈ తాత్కాలిక భవనంలో 1 నుండి 5వ తరగతి వరకు అడ్మిషన్ల ప్రక్రియను త్వరలోనే ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారా ప్రారంభమవ్వబోతున్నాయని “ అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భక్తి పారవశ్యంతో... లక్షలాదిమంది భక్తులు తరలి లాగా....

# వైభవోపేతంగా శ్రీ వేణుతల కాటమరాజు, గంగాభవాని అమ్మ వార్ల తిరునాళ్లు






**మార్కాపురం,మార్చి 20 (వార్తాప్రభ) :** మార్చి నెల 18వ తేదీ జరిగినటువంటి శ్రీ కాటంరాజు గంగాభవాని తిరునాళ్ల అత్యంత వైభవోపేతంగా సుమారు లక్ష పైగా వచ్చినటువంటి భక్తుల సందోహంతో ఘనంగా నిర్వహించబడిందని ఆలయ కమిటీ చైర్మన్ న్యాయవాది గుమ్మా గంగరాజు యాదవ్ తెలియజేశారు. 30 వేల మందికి భోజన వసతిని ఏర్పాటు చేశామని, 12 ట్యాంకర్ల ద్వారా ఒక్కొక్క ట్యాంకరు 4000 లీటర్ల కెపాసిటీ ఉన్న వాటిని ఏర్పాటు చేసి మినరల్ వాటర్ ను పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రభుత్వ శాఖల అయినటువంటి రెవెన్యూ పోలీస్ ఫిషరీస్ ఫారెస్ట్ ఎలక్ట్రికల్ ఫైర్ వైద్యశాఖ గ్రామీణ నీటిపారుదల శాఖ మండల ప్రజా పరిషత్ వారు,ఎండోమెంట్ వారు పూర్తిస్థాయిలో సమయాన్ని వెచ్చించి జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు అన్ని రకాలుగా సౌకర్యాలను ఏర్పాటు చేశారని వారిని కొనియాడారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్ ఉదయం నుండి జరుగుతున్నటు వంటి తిరునాళ్ల ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ తన సహచరులతో భక్తులకు సౌకర్యాలలో ఎలాంటి తేడా లేకుండా వచ్చిన వారికి సేవలందించారు. మధ్యాహ్నం 11 గంటలకు మొదలైనటువంటి భోజన వసతులు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ , మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్,ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, ఉపాధ్యక్షులు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, గుమ్మా బాల నాగయ్య యాదవ్,అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్ గంగుల ఎల్లయ్య యాదవ్, కోశాధికారి గోసు వెంకట సుబ్బారావు యాదవ్,కాయకాకుల శ్రీనివాస్ యాదవ్, మరికొందరు పర్యవేక్షణలో రాత్రి వరకు కొనసాగింది.. మార్కాపురం డిప్యూటీ కలెక్టర్ మరియు మార్కాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఉప్పుటూరి నాగరాజ్ యాదవ్ ల ఆధ్వర్యంలో వారి వారి శాఖల అధికారులతో పర్యవేక్షణ నిర్వహించి ఏలాంటి ఒడిదుడుకులు లేకుండా కార్యక్రమాన్ని నిర్విఘ్నం గా కొనసాగించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరు ఎరీక్షన్ బాబు చొరవతో సుమారు కోటి రూపాయలతో జరిగిన,జరుగునున్నటువంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్, గౌరవాధ్యక్షులు పి ఎల్ పి యాదవ్ వివరంగా వివిధ పార్టీల ప్రభల వద్ద వేదికనుండి,వేదిక వద్ద ఉన్న అవకాశాల మేరకు భక్తులతో పంచుకున్నారు. అనూహ్యంగా 2026 సంవత్సరంలో జరిగిన శ్రీ కాటంరాజు గంగాభవాని దేవతల తిరునాళ్ల సందర్భంగా పెద్దారవీడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, టిడిపి ఇన్చార్జి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి వంద అడుగుల ఎత్తునటువంటి ఎలక్ట్రికల్ ప్రభ, గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి చెందిన యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి భారీ ఎలక్ట్రికల్ ప్రభ, గిద్దలూరు మార్కాపురం ఎర్రగొండపాలెం నియోజకవర్గాల వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి భారీ ఎలక్ట్రికల్ ప్రభ, బీసీవై పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మరో భారీ ఎలక్ట్రికల్ ప్రభల మీద ఏర్పాటు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలకు కమిటీ బాధ్యుల ఆధ్వర్యంలో భక్తులు వేలాదిగా హాజరై తిలకించారు.తెలుగుదేశం పార్టీ ప్రభలకు గూడూరు ఎరీక్షన్ బాబు తో పాటు గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి ,టూరిజం కార్పొరేషన్ నూకసాని బాలాజీలతో పాటు అనేకమంది తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఆలయ కమిటీ అధ్యక్ష ,గౌరవ అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్, పి ఎల్ పి యాదవ్ మరికొందరు కాటంరాజు ఆలయ అభివృద్ధి కోసం 2025 సంవత్సరంలో జరిగినటువంటి తిరుణాల సందర్భంగా సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో ఎరక్షన్ బాబు ఏర్పాటు చేసినటువంటి ఎలక్ట్రికల్ పోల్స్ మరియు లైటింగ్ గురించి ,స్వచ్ఛభారత పథకం కింద సాధించినటువంటి 20 బయో లెట్రిన్ ల గురించి, ఒంగోలు ఎంపీ ద్వారా సాధించినటువంటి ఆరు లక్షల విలువైనటువంటి శుద్ధ జల కేంద్రం గురించి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ నిధుల నుండి కేటాయింప చేసుకున్నటువంటి 25 లక్షల రూపాయల విలువైనటువంటి బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం గురించి, 24 లక్షల రూపాయల విలువైనటువంటి ఓవర్ హెడ్ ట్యాంక్ విత్ పవర్ బోరు సాంక్షన్ చేయించి బోరు ప్రారంభించిన విషయం గురించి, అత్యంత కష్టసాధ్యమైనటువంటి సెల్ ఫోన్ సిగ్నల్స్ వ్యవస్థ గురించి , ఎరీక్షన్ బాబు ప్రయత్నించి ఒంగోలు ఎంపీ ద్వారా కేంద్ర టెలికం మంత్రి గుంటూరు ఎంపీ అయినటువంటి పెమ్మసాని చంద్రశేఖర్ ద్వారా ప్రయత్నం చేసిన పరిస్థితుల గురించి, కేంద్ర మంత్రి ద్వారా వచ్చినటువంటి ఆదేశాల ప్రకారంగా నిర్వహించినటువంటి బిఎస్ఎన్ఎల్ అధికారుల సర్వే గురించి ,బిఎస్ఎన్ఎల్ టవర్ ను ఏర్పాటు చేయడానికి 20 నుంచి 30 కోట్ల రూపాయలు ఖర్చయ్యే విషయం గురించి, అందుకు ప్రత్యామ్నాయంగా ఖర్చు తగ్గించుకొని కొన్ని కోట్ల రూపాయలతో కాటమరాజు ఆలయ పరిసర ప్రాంతాలంతా సెల్ఫోన్ సిగ్నల్ వచ్చేలాగున శాటిలైట్ వి సాట్ ద్వారా టవర్ ను ఏర్పాటు చేయడానికి చేస్తున్నటువంటి పరిశోధన గురించి, ఇప్పటికే శాంక్షన్ వచ్చిన సుమారు కోటి రూపాయల పనుల గురించి ఆలయ కమిటీ తమ ప్రసంగంలో ప్రస్తావించారు. తమకు దేవాలయ అభివృద్ధి ముఖ్యంగా ,పనులు చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని, రాజకీయ పార్టీల యొక్క సహకారాన్ని ఆశిస్తున్నామని ఎవరైతే ఆలయ అభివృద్ధి కోసం పూర్తిస్థాయిలో పనిచేస్తున్నారో వారికి తమ వంతుగా చేతనైన అంత సహాయ-సహకారాలను అందజేస్తామని వారు తెలియజేశారు. ఇప్పటి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సహకారాన్ని తీసుకొని ఆలయం వద్ద కోనేరు అభివృద్ధికి మూడు లక్షల రూపాయలు విలువైనటువంటి బేతంచెర్ల రాళ్లు సహకారాన్ని కూడా గతంలోనే పొందడమైనది అని తెలియజేయడమైనది. 2014 -2019 కాలంలో అప్పుడు గిద్దలూరు శాసనసభ్యులుగా ఉన్నటువంటి ముత్తుముల అశోక్ రెడ్డి మాగుటూరు వైపు నుండి కాటంరాజు ఆలయం వరకు తారు రోడ్డు వేసేందుకు కోటి రూపాయలతో శాంక్షన్ తీసుకుని వచ్చి టెండర్ కూడా వేయడం జరిగిందని కొన్ని టెక్నికల్ కారణాలవల్ల అది ఆగిపోవడంతో భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తిరిగి మరల 2024లో శాసనసభ్యులుగా ఎన్నికైనటువంటి అశోక్ రెడ్డి తమకాల పరిమితి లోపు కచ్చితంగా రోడ్డు మార్గాన్ని శాశ్వతంగా ఏర్పాటు చేయించాలని ఈ వేదిక ద్వారా వారిని కోరడమైనది. అదేవిధంగా 2019 -2024 మధ్యకాలంలో గిద్దలూరు శాసనసభ్యులుగా ఉన్న ప్రస్తుత మార్కాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి అన్నా రాంబాబు కూడా మాగుటూరు వైపు నుండి కాటంరాజు దేవస్థానం వరకు తారు రోడ్డు వేయించేందుకు తీవ్రమైనటువంటి కృషి సల్పినప్పటికీ అటవీ అనుమతులు కారణంగా గతంలో వలనే ఆ పని జరగలేదని, ఆలయ అభివృద్ధికి తన సొంత నగదును మూడు లక్షల రూపాయలు ఆలయ అభివృద్ధికి ప్రకటించి ఉన్నారని, అనేక మారులు కాటమరాజు దేవస్థానానికి దర్శనానికి విచ్చేసినటువంటి ఆయన తన వంతు సహకారాన్ని ఆలయ అభివృద్ధికి పూర్తిగా అందిస్తానని వైఎస్సార్సీపీ తరఫున వీలున్నంత సహాయ సహకారాలు అందేలా చూస్తానని ఈ తిరుణాల సందర్భంగా ఆలయ కమిటీ వారితో తెలియజేశారు. వైఎస్ఆర్సిపి ఎలక్ట్రికల్ ప్రభ పైనుండి మాట్లాడినటువంటి మాజీ మంత్రి, యాదవ శ్రేష్ట కారుమూరి నాగేశ్వరరావు యాదవ్ ఆలయ కమిటీ వారికి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వంద కోట్ల రూపాయల నిధులతో ఎక్కడా లేనివిధంగా ఇంత గొప్ప తిరునాళ్ల జరుగుతున్నటువంటి శ్రీ కాటమరాజు గంగాభవాని దేవతల ఆలయ అభివృద్ధికి ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చేపడుతామని హామీ ఇచ్చారు. తాను యాదవ సామాజిక వర్గానికి చెందినటువంటి వాడినని ,అన్ని వర్గాల వారి యొక్క సంపూర్ణ సహాయ సహకారాలతో తణుకు నియోజకవర్గము నుండి ప్రాతినిధ్యం వహించానని ఈ తిరుణాల్లో కూడా అందరి సహాయ సహకారులతో పెద్ద స్థాయిలో నిర్వహించేలా తాను సహకరిస్తారని తెలియజేశారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆలయ పరిసర ప్రాంతాలను తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మాజీ మంత్రి చెప్పినట్టుగా 100 కోట్ల రూపాయలు తీసుకొని వచ్చి ఏకంగా జగన్మోహన్ రెడ్డి చేతనే శంకుస్థాపన చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ వేదిక మీద నుండి మాట్లాడిన మరో ముఖ్య అతిథి మార్కాపురం మాజీ శాసనసభ్యులు ,గిద్దలూరు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో కాటంరాజును చూస్తున్నానని, అన్ని తిరుణాలకు భిన్నంగా కాటంరాజు తిరణాల ఉంటుందని తెలుసుకున్నానని ,ప్రత్యక్షంగా చూస్తుంటే నేను విన్నదానికంటే గొప్పగా ఈ తిరుణాల జరుగుతున్నదని ఈ ప్రాంత అభివృద్ధికి గతంలో తాను తన సొంత నిధులను కొంతవరకు కేటాయించి అభివృద్ధికి సహకరించానని ,భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలకు తాను పూర్తిగా అండగా ఉంటానని గిద్దలూరు వైపు నుంచి రోడ్డు తీసుకువచ్చేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని తప్పక సాధిస్తానని తెలియజేశారు. బి సి వై పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఎలక్ట్రికల్ ప్రభ వద్దకు కూడా ఆలయ కమిటీ ముఖ్య నాయకులు గుమ్మా గంగరాజు యాదవ్, పి ఎల్ పి యాదవ్ మరికొందరు కమిటీ సభ్యులు హాజరై నిర్వాహకులకు అభినందనలు తెలియజేసి ఆలయ అభివృద్ధికి ఆ పార్టీ చీఫ్ అయినటువంటి బోడె రామచంద్ర యాదవ్ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందించాలని అభ్యర్థించారు. బి సి వై పార్టీ ఎలక్ట్రికల్ ప్రభ నిర్వహించినటువంటి ఆత్మారామ్ యాదవ్, న్యాయవాది విజయ వర్ధన్ యాదవ్ తదితరులు తాము తమ పార్టీ అధినేత తో మాట్లాడి కాటంరాజు దేవస్థానం అభివృద్ధికి పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామని తెలియజేశారు. ఆలయ కమిటీ తరఫున వివిధ ఎలక్ట్రికల్ ప్రభలకు, నాటక ప్రదర్శనలకు, కోలాట ,భజన కార్యక్రమాలకు కమిటీ తరఫున హాజరై వారందరినీ ఉత్సాహపరిచి అందరూ కూడా రాజకీయ పార్టీలకు వర్గాలకు కులాలకు మతాలకు అతీతంగా కాటంరాజు దేవస్థానానికి విచ్చేయుచున్నారని,ఎంతోమంది మైనారిటీలు కూడా ఆలయ సందర్శనకు రావడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. పరమత సహనాన్ని పాటిస్తూ అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమాలకు హాజరు కావడం నూతన వరవడికి శ్రీకారం చుడుతుందని కమిటీ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. సుమారు 70కి పైగా వచ్చినటువంటి బొల్లావుల చిందులతో ఆలయ పరిసర ప్రాంతాలంతా ఆహ్లాదకరమైనటువంటి వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఆలయ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించినటువంటి లేదా అందిస్తున్నటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసి తమ ఆలయ పునర్నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరించే వారికి కాటంరాజు గంగాభవాని దేవతలు ఆశీస్సులు అందిస్తారని శ్రీ వేణుతుల కాటంరాజు గంగాభవాని దేవస్థానం గౌరవాధ్యక్షులు పి ఎల్ పి యాదవ్ , అధ్యక్షులు గుమ్మ గంగరాజు యాదవ్ పత్రికా ముఖంగా తెలియజేశారు. తాము వ్యక్తిగతంగా ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ కూడా ఆలయం అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా సేవలందిస్తున్నామని ,దేవాలయ అభివృద్ధికి సహకరించిన వారికి శ్రీ కాటంరాజు గంగాభవాని దేవతల ఆశీస్సులు లభించాలని కోరుకుంటున్నామని కమిటీ వారు తెలియపరిచారు. తిరునాళ్లకు సంబంధించిన వార్తలు గాని ,ఆలయానికి సంబంధించిన వార్తలు గాని, అధికారులను సంప్రదింపులు చేస్తున్నటువంటి విషయాలను గాని ,ఎప్పటికప్పుడు ప్రచురితం , ప్రచారం, సోషల్ మీడియా ద్వారా కూడా అండగా నిలుస్తూ ప్రచారం చేస్తున్నటువంటి పాత్రికేయ మిత్రులకు టీవీ చానల్స్ వారికి సోషల్ మీడియా ఆక్టివిస్టులకు కమిటీ తరఫున ధన్యవాదములు తెలియజేయడమైనది. అటవీ ప్రాంతమైనప్పటికీ పూర్తిస్థాయి వసతులు లేనప్పటికీ కూడా సంపూర్ణ సహాయ సహకారాలు అందించినటువంటి పెద్దారవీడు మండల తాసిల్దార్ మరియు వారి సిబ్బంది, సబ్ ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బంది మరియు మిగతా అన్ని శాఖల యొక్క అధికారులకు ఉద్యోగులకు దేవాలయ కమిటీ శిరస్సు వంచి నమస్కారము తెలియజేస్తున్నదని వారు తెలియజేశారు. అనేకమంది రెవెన్యూ ,పోలీసు అధికారులు చేస్తున్నటువంటి ప్రత్యేకమైనటువంటి కృషి వల్ల కాటమరాజు తిరునాళ్ల దినదినాభివృద్ధి చెందుతూ ఉన్నదని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మార్కాపురం డివైఎస్పీ శ్రీ ఉప్పుటూరి నాగరాజు యాదవ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి బందోబస్తు కార్యక్రమానికి వారు స్వయంగా హాజరై తిరుణాల ముగిసే వరకు తెల్లవారుజామున 6 గంటలకు అన్ని కార్యక్రమాలు ముగిసిన తర్వాత వారు తిరిగి మార్కాపురం వెళ్లడం చాలా గొప్ప విషయమని, పూర్తి సమయాన్ని కేటాయించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యాదవుల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవతల తిరణాలను నిర్వహించిన సందర్భంగా డిఎస్పీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. త్రిపురాంతకం,మార్కాపురం, కంభం, గిద్దలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ లతోపాటు అనేకమంది సబ్ ఇన్స్పెక్టర్లు వారి సిబ్బంది పూర్తిస్థాయిలో కష్టపడి తిరుణాలను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. వివిధ రాజకీయ పార్టీల పెద్దలు తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందించి ఆలయ పరిసర ప్రాంతాల్లో అవసరమైన మేరకు భక్తులకు సలహాలు సూచనలు ఇస్తూ కావలసిన ఏర్పాట్లను కమిటీతో కలిసి చేస్తూ ముందుకు నడిచినటువంటి ప్రతి ఒక్కరికి కమిటీ ధన్యవాదాలు తెలియజేసింది. దేవస్థానం అభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్క రాజకీయ పార్టీ కార్యక్రమం తిరునాళ్ల సందర్భంగా జరిగిన వాటిలో పాల్గొన్నటువంటి వారందరికీ ఎలక్ట్రికల్ ప్రభలు ఏర్పాటు చేసినటువంటి ముఖ్య నిర్వాహకులు అందరికీ దాతలకు మరియు అన్నదానానికి సహకరించినటువంటి వారికి ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహకారం అందించినటువంటి ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడమైనది. ముఖ్యమైనటువంటి గమనిక ఏమనగా ఆలయ కమిటీలో బాధ్యులుగా ఉన్న వారు ఎవరు ఏ రాజకీయ పార్టీకి చెందినప్పటికీ కూడా ఆలయ అభివృద్ధి కోసం రాజకీయ పక్షాల నాయకులను అధికారులను అవసరమైన ప్రతిసారి కలిసి సంప్రదించి ఆలయ అభివృద్ధికి వారు నుండి సహకారాన్ని తీసుకుంటూనే ఉంటామని తెలిపారు.



**నల్లమల అభయారణ్యంలో పెద్దారవీడు మండల పరిధిలోని గుండంచర్ల సమీపంలో వెలసిన శ్రీ వేణుతల కాటమరాజు స్వామి గంగాభవాని అమ్మ వార్ల తిరునాళ్లు అంగరంగ వైభవంగా నిర్వహించారు.తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి లక్షలాది మంది భక్తులు తరలి రావడంతో ఆలయం రహదారులు మొత్తం కిక్కిసిపోయాయి. ఉదయం స్వామి, అమ్మ వార్లకు అభిషేకం, పూజలు నిర్వహించి పట్టువస్త్రాలు, పూల మాలలతో శోభాయమానంగా అలంకరించారు. వేలాదిమంది భక్తులు తలనీలాలు సమర్పించి, స్వామి అమ్మవాళ్లను దర్శించుకుని మొక్కులు చెల్లించారు రాత్రి ఉత్సవ విగ్రహాలను అలంకరించి ఆలయ ఆవరణలో ఊరేగించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు అన్న సంతర్పణ జరిగింది. రాత్రివేళ భక్తుల కాలక్షేపానికి విద్యుత్ ప్రభలు కోలాటం నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.......**

**భక్తి పారవశ్యం..... బొల్లావుల ఉత్సవం..**

**కాటమరాజు స్వామి తిరునాళ్ళ సందర్భంగా బొల్లావుల ఉత్సవం భక్తులను ఆనంద పరవశులను చేసింది, కనక తప్పెట్ల మోత, కొమ్ము బూర వాయిద్యం నడుమ యాదవులు వీరతాళ్లతో బోల్లావులను ఆడిస్తుండగా స్వామి వారి ఆలయము చుట్టూ మహిళలు పొంగళ్ళతో ప్రదర్శనలు చేశారు. మొక్కుబడి ఉన్న మహిళలు గంగాభవాని అమ్మవారికి పట్టు చీరలు పసుపు కుంకుమ గాజులు సమర్పించారు. చుట్టుపక్కలను గ్రామాల నుంచి ఊరేగింపుగా వచ్చిన బొల్లావుల కాటంరాజు సన్నిధిలో కొలువు దీరీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి**



## గ్రామ పంచాయితీ కార్యాలయం, కూడూరు

### టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం. 3/2026** **తేది. 20.03.2026**

కృష్ణాజిల్లా, పెదన మండలం, కూడూరు గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.28.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీమతి కాగిత విజయలక్ష్మి**
**సర్పంచ్**
**కూడూరు గ్రామ పంచాయితీ**

**సం/- శ్రీ ఎ.రాఘవయ్య**
**కార్యదర్శి**
**కూడూరు గ్రామ పంచాయితీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం, నడుపూరు

### టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.నిల్/2026** **తేది. 20.03.2026**

కృష్ణాజిల్లా, పెదన మండలం, నడుపూరు గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.28.03.2026 వ తేదీ ఉదయం 11.00 గం, లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు ఉదయం 11.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంక్ వాచర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీమతి చీర్ల అనూష**
**సర్పంచ్**
**నడుపూరు గ్రామ పంచాయితీ**

**సం/- శ్రీ షేక్ రఫీఖుద్దిన్**
**కార్యదర్శి**
**నడుపూరు గ్రామ పంచాయితీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం, బల్లిపర్రు

### టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం. 3/2026** **తేది. 20.03.2026**

కృష్ణాజిల్లా, పెదన మండలం, బల్లిపర్రు గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.28.03.2026 వ తేదీ ఉదయం 11.00 గం, లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు ఉదయం 11.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీమతి జోగి నాగ వరలక్ష్మి**
**సర్పంచ్**
**బల్లిపర్రు గ్రామ పంచాయితీ**

**సం/- శ్రీ ఎ.రాఘవయ్య**
**కార్యదర్శి**
**బల్లిపర్రు గ్రామ పంచాయితీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం, పినగూడూరులంక

### టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం. 2/2026** **తేది. 20.03.2026**

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, పినగూడూరులంక గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం (2026-27) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు, టెండరు షరతులు, ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.21.03.2026 వ తేదీ శనివారం మధ్యాహ్నం గం.3.00ని॥లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు సాయంత్రం గం.4.00 ని॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | స్వీపర్లుగా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీమతి రాహితున్నిస**
**సర్పంచ్**
**గ్రామ పంచాయితీ -పినగూడూరులంక**

**సం/- శ్రీ డి.పాండురంగారావు**
**కార్యదర్శి**
**గ్రామ పంచాయితీ -పినగూడూరులంక**

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188